# చైతన్య

సంకల్ప బలం

సామాజిక విలువల మాసపత్రిక

అక్టోబరు 2021
రు. 20/-



## దశాబ్ది ఉత్సవ ప్రత్యేక సంచిక

Where Performance Records

# CHAMPIONS Book of WORLD RECORDS

# Certificate

## FIRST EVER TELUGU VIDEO MAGAZINE

| | |
|---|---|
| *Name of the Record Holder* | **CHAITANYAM SANKALPABALAM** |
| *Year of Establishment* | 11th November, 2011 |
| *Place of Residence* | Hyderabad, Telangana, India |
| *Area of Expertise* | Literature & Publication |
| *Details of Record* | The record for bringing out Unique Telugu Video Magazine (First of its kind) with the contributions of 33 Writers as was confirmed on 12th April, 2021. |
| *Nature of Record* | **World Record** |

*Your outstanding work speaks volumes of your amazing aptitudes.*
*Your commendable record is being placed in our book of records.*

*Date of issue:12th April, 2021*

Dr.Pattabhi Ram.Turlapati
Registrar of Records
**Champions Book Of World Records**

www.championsbookofworldrecords.com
www.championsbookofworldrecords@gmail.com

* This Certificate must not be reproduced with out written permission of Champions Book of World Records

DO SOMETHING
GREAT



వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**

# చైతన్యం

సంకల్ప బలం


## సామాజిక విలువల మాస పత్రిక

## అక్టోబరు 2021

సంపుటి -11 సంచిక - 1


## ఈ సంచికలో....


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| శుభాకాంక్షలు - వంగూరి చిట్టెన్ రాజు | 7 |
| శుభాకాంక్షలు - ఎలక్ట్రాన్ | 8 |
| శుభాకాంక్షలు - నండూరి సరోజ | 11 |
| నామాట - వేదుల సుబ్రహ్మణ్యం | 13 |
| 10 వసంతాల ముచ్చట్లు పోచినపెద్ది మురళీకృష్ణ | 14 |
| ముఖాముఖీలు జరిపిన ప్రముఖ వ్యక్తులు | 16 |
| మన రచయితలు రచయిత్రులు | 17 |
| అభినందనలు - కొత్త రామానందం | 19 |
| కార్టూన్ -సరసి | 22 |
| జన్మదిన శుభాకాంక్షలు-పాలెపు బుచ్చిరాజు | 24 |
| ప్రతి దినమూ ప్రేమకు రోజే - రసరాజు | 25 |
| శుభాకాంక్షలు - వేమూరి వేంకటేశ్వరరావు | 26 |
| శుభాకాంక్షలు-ఇంద్రగంటి వేంకటసుబ్బారావు | 29 |
| దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు - మత్స్యరాజ దంపతులు | 31 |
| నా చైతన్య ప్రస్థానం - పోడూరి శ్రీనివాసరావు | 33 |
| చైతన్యం సంకల్పబలం దశమోత్సవం - ఆదూరి హైమవతి | 37 |
| అభినందన మందారమాల - చిలకమర్తి దుర్గాప్రసాదరావు | 38 |
| శుభాకాంక్షలు - నందుల ప్రభాకరశాస్త్రి | 41 |
| పది వసంతాల సంబరాలు - చాగంటి కృష్ణకుమారి | 42 |
| తీగ కదిలించిన డొంక - తుమ్మూరి రాం మోహనరావు | 43 |
| శుభాకాంక్షలు - ముడుంబై వేంకటాచార్యులు | 46 |
| దశవసంతాల శుభాభినందనలు-భారతీ లక్ష్మి | 47 |
| మా మాస్టారు చాగంటి శరత్ బాబు-విద్యాభారతి | 49 |
| చాగంటి శరత్ బాబుతో చైతన్యం అనుబంధం | 50 |


CoverPhoto by Sonika Agarwal on Unsplash


రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

విజయ దశమి శుభాకాంక్షలు.

పాఠక దేవుళ్ళకు, సరస్వతీ పుత్రులైన రచయితలకు విజయ దశమి శుభాకాంక్షలు.

ఈ నెల మన చైతన్యం సంకల్పబలం సంచిక విజయ దశమి సంచికగానే కాక, దశాబ్ది కాలం పూర్తి చేసుకుని, 11వ వసంతం లోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో మనం ఈ మాసం పత్రికను ప్రత్యేక సంచికగా విడుదల చేస్తున్నాము. అంటే ప్రతీ నెల విడుదలయ్యే అంశాలు కాకుండా దశాబ్ది కాలం పాటు మన పత్రికలో ప్రచురించిన అంశాల గురించి, రచయితల అభిప్రాయాల గురించి, పాఠకుల అభిప్రాయాల గురించి వివరణ ఉంటుంది. అలాగే విజయదశమి ప్రత్యేక సంచికలో "ప్రముఖ రచయితను, ప్రముఖ కా-ర్టూనిస్ట్" ను పాఠకులకు పరిచయం చేస్తున్నాము.

ఈ చైతన్యం సంకల్పబలం పత్రిక 2011 "విజయ దశమి" రోజున ప్రారంభించబడింది. ఈ పత్రిక ఎలా ప్రారంభించబడింది అంటే ..

ముందుగా ప్రింట్ అయిన పత్రికలు అమ్మవారి ముందు ఉంచి, దసరా పూజలు (నవరాత్రులు) చేస్తూ, విజయ దశమి రోజున ఇంట్లో పూజలు అయ్యాక, హైదరాబాదు లోని పద్మారావు నగర్ లోని సాయిబాబా గుడికి పత్రికలు తీసుకుని వెళ్లి, అక్కడ సాయి వ్రతం చేసి, బాబా పాదాల దగ్గర పెట్టి, అక్కడ ఉన్న వారికి పంచడం జరిగింది. తరువాత ప్రజల సమక్షంలో ముఖ్య అతిధుల చేత త్యాగరాయ గాన సభలో పత్రిక ఇనాగరెట్ చేయడం జరిగింది. ఆ తరువాత X-RAY పత్రిక నిర్వాహకులు శ్రీ కొల్లూరి విజయవాడ లోని పెద్దల సమక్షంలో "తుర్లపాటి కుటుంబరావు" గారి అధ్యక్షతన విజయవాడలో కూడా పత్రిక ఓపెన్ చేయించారు. అప్పటి నుండి ప్రతి నెలా నిర్విఘ్నంగా ప్రచురించబడుతోంది.

అప్పటినుండి మన పత్రిక ఆంధ్రా, తెలంగాణా లోని గ్రంధాలయాలకే కాక, బయట అన్ని ఊళ్ళల్లో షాపులలో పెట్టడం కూడా జరిగింది. అంతే కాక అమెరికాలోని కొందరికి పోస్ట్ ద్వారా పంపడం కూడా జరిగింది..

ఆ తరువాత కొద్ది రోజులకే 2012 లో అమెరికా లోని హ్యూస్టన్ నగరంలో ప్రముఖ సాహితీ వేత్త, సేవాతత్పరుడు అయిన శ్రీ చిట్టెన్ రాజు గారే స్వయంగా మన పత్రికను అక్కడి తెలుగు వారి సమక్షంలో వెబ్ సైట్ ను ప్రారంభించారు.

ముఖ్యంగా చెప్పాలంటే ఎవరి చేతి మహిమో, ఎవరి చేత్తో మొదలు పెట్టారో కానీ! అంటారు కదా! ఆ చెయ్యి ఎవరిదో కాదండీ! శ్రీ చిట్టెన్ రాజు గారి చెయ్యే. ఇక అప్పటినుండి ఆన్ లైన్ పత్రికకు తిరుగు లేదు, మన పత్రికకు తిరుగు లేదు. వారికి పత్రికా ముఖంగా అనేక కృతజ్ఞతలు. ఇక ఆన్ లైన్ ద్వారా కూడా దేశ విదేశాలలోని తెలుగు వారికందరికీ పత్రికను అందిస్తున్నాము. అయితే రాను రాను ప్రింట్ పత్రికకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఇక కరోనా సమయంలో అయితే పత్రికల కష్టాలు, ప్రజలందరికీ తెలిసి-నవే. కానీ ఆన్ లైన్ లో వచ్చే పత్రిక మాత్రం నిరాటంకంగా ప్రచురించబడుతోంది.

ఈ పత్రిక ఇన్నిరోజులు నిరాటంకంగా కొనసాగడానికి నాకు పత్రిక మొదలు పెట్టిన దగ్గర-నుండి ఇంతవరకు వెనుక ఎన్నో అద్భుత హస్తాలు సలహాలను, సహాయాన్ని అందిస్తున్నాయి. అలాగే మన పత్రికలో హేమాహేమీలయిన రచయితలూ నిస్వార్ధంగా, ఎంతో ప్రేమతో ఇది నా పత్రిక అనే భావనతో, నిరాటంకంగా వ్రాస్తున్నారు. వారికందరికి పేరుపేరునా కృతజ్ఞతలు. అందరి పేర్లు ఇక్కడ వ్రాయలేకపోతు-న్నందుకు మన్నించాలి.

మన పత్రిక ద్వారా అనేక విషయాలు ప్రజలకు అందిస్తున్నాము. శ్రీ బోధ, మన జీవితాలను సామాజిక పరిస్థితులకు అన్వయం చేస్తూ అనేక విషయాలు, గ్రీకుదేశపు పురాణ గాథలు, తెలుగు పద్య రత్నాలు. వేదులాన్వయు పలుకు, శ్రీ వచన భూషణం, సంభాషణ, నవ విధ భక్తులు, సర్ప ప్రశ్నలు, మణి

ద్వీప వర్ణన, పుష్కరాల వైభవం, 116 కందాల్లో సుందరకాండ ఇలా అనేక అంశాలను మన రచయితలు మన పత్రికకు వ్రాసారు.

ఆధ్యాత్మిక విషయాలు, కథలువ్రాసారు. అలాగే శిరిడీ సాయి బాబా, పూరి జగన్నాథ్, హరిద్వార్, హృషీకేశ్, కాశీ విశ్వనాథ్ వంటి ముఖ్యమైన పుణ్య క్షేత్రాల గురించే కాక, అనేక పుణ్య క్షేత్రాల గురించి కూడా సీరియల్స్ గా ప్రచురించడం జరిగింది. అలాగే మన పండుగల ప్రాశస్త్యం గురించి, మనకి ఉన్న సంస్కారాలు ఎంత ముఖ్యమైనవో అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో అష్టాదశ సంస్కారాల గురించి, విద్యా విధానం ప్రస్తుతం ఏ విధంగా ఉంది ? ఏ విధంగా ఉండాలో లాంటి అనేక అనేక విషయాల గురించి చెప్పడమే కాక, ఇంగ్లీష్ సులువుగా మాట్లాడే విధానం, సంస్కృతం సులువుగా మాట్లాడే విధానం కూడా తెలియజేయడమే కాక, సైన్సు గురించిన అనేక వ్యాసాలు, మేధస్సును పెంచేందుకు సైన్సు పజిల్స్, అలాగే లెక్కల మావయ్య అంటూ లెక్కలు తేలిక పద్దతిలో నేర్చుకోవడం గురించి, తెలుగులో అనేక పద్యాలు, అలాగే చిన్న పిల్లల కోసం అనేక నీతి కథలు, సైకాలజిస్టుల ద్వారా పిల్లల పెంపకం గురించి, భారత దేశంలోని ప్రముఖుల చరిత్రల గురించి, రాష్ట్రపతుల జీవిత విశేషాలు గురించి, భరతనాట్యం గురించి, అలాగే మిస్ మేఘమాల, ప్రేమంటే ఇంతే వంటి సీరియల్స్, కొందరు సంగీత విద్వాంసులు పాటలు పాడడం, ఇలా దేశ విదేశాల లోని అనేక విషయాల గురించి. మేధస్సును పదును పెట్టేందుకు సుడోకు, ఆరోగ్యానికి సంబంధించి ప్రజలు ఏ విధమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు? వాటికి పరిష్కార మార్గాలను హోమియో పతి, ఎల్లో-పతి, ఆయుర్వేదం లోని ప్రముఖ అనుభవజ్ఞులైన వైద్యులు పరిష్కార మార్గాలు తెలిపారు. అలాగే మాస-ఫలాల గురించి ఎంతో అనుభవం ఉన్న వారు మన పత్రికకు అందిచ్చారు. ఇలాంటి అనేక విషయాలతో సుమారు 120 మంది రచయితలు తమ మేధా సంపత్తిని మన పత్రిక ద్వారా ప్రజలకు అందిచ్చి ప్రజలం-దరి మనస్సులలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారనంలో ఎటువంటి సందేహము లేదు.

అంతేకాక అమెరికా నుండి ఉన్నత విద్యావంతులైన అనుభవజ్ఞులైన ప్రముఖ డాక్టర్లు ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కార మార్గాలు ఇంటర్వ్యూ ద్వారా తెలియ జేయడం జరిగింది. అలాగే ఎంతో ప్రముఖులైన సంగీత విద్వాంసులతో కూడా ఇంటర్వ్యూ లు చేయడం జరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి పదవిలో ఉన్న రాజకీయ నాయకులతో చర్చించి ఇం-టర్వ్యూ లు చేశాము. ఇంకా సినీరంగంలోని తారలతో ఇంటర్వ్యూలు, తెలంగాణా RTC MDతో, పోలీసు అధికారితో , అమెరికాలో ని తోటకూర ప్రసాద్ గారితో, చిట్టెన్ రాజు గారితో , అమెరికాలోని హ్యూస్టన్ నగ-రంలోని కాన్సల్ జనరల్ తో ఇలా ప్రజలకు అవసరం అనిపించే ముఖ్య అధికారులతో సుమారు 40 మందితో ఇంటర్వ్యూ లు చేసి మన పత్రిక ద్వారా ప్రజలకు ముఖ్య సమాచారాలు అందివ్వడం జరిగింది. అలాగే ఆధ్యాత్మిక విశేషాలు, దేశ విదేశాలలోని విశేషాలతో పాటు చార్ ధామ్, మానస సరోవరం, ముక్తినాథ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాల గురించి వివరిస్తూ, వీడియో ద్వారా చూపిస్తూ ప్రజల ముందుంచాము. అప్పు-టినుండి రచయితల పాఠకుల సహకారంతో ప్రతీ నెల నిర్విఘ్నంగా మన పత్రిక ప్రచురించబడుతోంది.

తరువాత సడన్ గా వీడియో ఆలోచన వచ్చింది.

ముఖ్యంగా ఈ ఆలోచన రావడానికి కారణం అమెరికాలోని ఫ్లోరిడా స్టేట్ లోని ఓర్లాండో లో సాయి బాబా గుడికి వెళ్లినప్పుడు అక్కడ గుడిలో పూజారి గారు నాకు దర్శనానంతరం పెద్ద ద్రాక్ష పళ్ళ గుత్తి ఇచ్చారు. అప్పుడే నాకు ఎదో అద్భుతం జరగబోతోంది అని అనిపించి. అక్కడే అందరితో అన్నాను. (అంతకు ముందు 1994లో చిన జీయర్ స్వామి ఇచ్చినప్పుడు అలాగే మంచి జరిగింది). ఆ రోజు ఇంటికి వచ్చాక వెంటనే ఈ వీడియో ఆలోచన రావడం నిజంగా భగవంతుడిచ్చిన ఆలోచన.

ఈ పత్రికను దేశ విదేశాల లోని తెలుగు పాఠకులు ఆదరిస్తున్నా-

రు. కానీ ఇంకా తెలుగు వారందరూ రచయితల రచనలను పూర్తిగా ఆస్వాదించడం లేదు అనిపించింది. దానికి ముఖ్య కారణం చాలా మందికి సమయం లేక పత్రిక అంతా చదవ లేక పోవడం, కొందరు తెలుగు తెలుసుకోవాలని ఉన్నా, వింటే అర్థం అవుతుంది కానీ చదవడం రాదు అని పత్రిక చూసే పాఠకులు తక్కు-వయ్యారు అనిపించింది. దానితో మాకు భగవంతుడి ఆశీస్సులతో వీడియో ఆలోచన వచ్చింది.

అది కూడా రచయితలే తమ రచనలను చదివితే, ప్రజలకు ఇంకా ఆసక్తిగా ఉంటుంది అనిపించిం-ది. ఎందుకంటే పాఠకులకెప్పుడూ రచనలు తెలుస్తాయి, పాఠకులు రచయితలను చూడడం తటస్థించదు. మన పత్రిక ద్వారా పాఠకులకు, రచయితలకు మధ్య ముఖ పరిచయం కూడా ఉంటే బావుంటుం-దనే ఉద్దేశంతో రచయితలను కోరగా వారు అంగీకరించడంతో రచయితలే స్వయంగా తమ రచనలను ప్రజలకు వినిపించడం జరిగుతోంది. అంతా వారం రోజులలో వీడియో తయారవడం జరిగింది. అయితే ఎలా చెయ్యాలన్న ఐడియా లేదు మాకు. ఎలా ఉంటుందో తెలియదు. అయితే ఈ వీడియో పత్రిక ఇంత వరకూ లేదన్న విషయం మాకు తెలియదు. నాకు ఈ ఆలోచన వచ్చాక మోడల్ చూడడానికి ఎక్కడైనా ఉందేమో చూద్దాము అని చూస్తే, మాకు ఎక్కడా కనిపించలేదు. అందరినీ అడుగుతుంటే మాకూ తెలియదు అన్నారు. మన పత్రికలో వ్రాస్తున్న పోడూరి శ్రీనివాసరావు గారిని అడుగగా, నేనూ చూడలేదే! అన్నారు. తరువాత మనదే ముందేమో! అన్నారు. అవునండీ, మనదే ముందు అనిపిస్తోంది నాకు కూడా అన్నాను. అయితే వరల్డ్ రికార్డ్ కి పంపచ్చు కదా! అన్నారు. నాకు అలా ఆలోచన మాత్రం రాలేదు. మనదే మొదటిది అవుతుంది అని మాత్రం ముందు నుండీ అనిపిస్తోంది అన్నాను. కానీ అలాంటివి ఇంట్రెస్ట్ లేదండి అన్నాను. మన పత్రికకు ఉపయోగపడచ్చు కదా! అన్నారు. పత్రిక ముందుకు వెళ్ళడానికి, అలాగే రచయితలకు కూడా కొద్దిగా డబ్బు కడితే అందరికీ సర్టిఫికెట్స్ వస్తాయి అన్నారు. నాకూ అనిపించింది, రచయితలూ, పత్రికా ముఖ్యం అనిపించింది. తరువాత భువన చంద్ర గారికి ఫోన్ చేసి ఈ విషయం చెప్పాను. మీరు వెంటనే అన్నిటికీ అప్లై చెయ్యండి అన్నారు. వెంటనే పోడూరి శ్రీనివాసరావు గారు పట్టాభి గారితో మాట్లాడడం, మరల నేను

"ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ "ఫౌండర్ మరియు చైర్మన్ అయిన DR. పట్టాభిరామ్ తుర్లపాటి గారిని కాంటాక్ట్ చేసి, పరిశీలించి మా పత్రికకు అర్హత ఉందేమో! చూడండి అని అడగ్గా, ఎంతో త్వరగా వాటికి సంబంధించినవి అన్నీ పరిశీలించి, ఈ పత్రికకు అర్హత ఉంది అన్నారు, దాంతో వీడియో మ్యాగజిన్ ఇంతవరకు ప్రపంచం లోనే లేదని, అలాగే తెలుగులో కూడా వీడియో మ్యాగజిన్ లేదని మన చైతన్యం సంకల్పబలం పత్రికకు "ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఫౌండర్ మరియు చైర్మన్ అయిన DR. పట్టాభిరామ్ తుర్లపాటి గారు ఇచ్చారు. "ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్" 2021 ఏప్రిల్ నెలలో ఉగాదికి మనకి ఇచ్చారు. 10 సంవత్సరాలుగా ప్రపంచంలో ఏకైక మహిళా సంపాదకురాలిగా, ప్రచురణ కర్తగా వ్యవహరిస్తున్నానని నాకు "ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్" 2021 ఏప్రిల్ నెలలో ఉగాదికి నాకు రావడం కూడా ఆనందదాయకం. ఈ సర్టిఫికెట్ ఇంత త్వరగా మన పత్రికకు రావడానికి ముఖ్య కారకులు ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఫౌండర్ మరియు చైర్మన్ Dr. పట్టాభి గారు, వారి స్టాఫ్, వారికందరికి మా చైతన్యం సంకల్పబలం అభినందనలు తెలియజేస్తోంది. అలాగే ఈ ఏషియన్, ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ మా చైతన్యం కుటుంబ సభ్యులకందరికీ లభించడం చాలా ఆనందంగా ఉంది. చైతన్యం కుటుంబానికీ (రచయితలు, రచయిత్రులు) చాలా ఆనందంగా ఉంది. ఇవన్నీ లభించడానికి ముఖ్య కారణం మా చైతన్యం కుటుంబీకులే. వారి ఘనతే అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు . ఇంత హడావిడిలోనూ రచయితలూ అద్భుతమైన సహకారాన్ని అందిచ్చారు. అందుకే అలా చేయగలిగాము. రచయితలందరూ ప్రత్యేక అభినందనలు. ఈ వీడియో పత్రికను ప్రజలు కూడా ఎంతో ఆదరిస్తున్నారు.

ఈ విధంగా ప్రజలకు అనేక ఉపయోగకరమైన అంశాలను మీ ముందుంచుతున్నాము. ఈ పత్రిక ఇంత నిర్విఘ్నంగా నడవడానికి ముఖ్య కారణం ఒక పక్క పాఠకుల సహకారమైతే, మరో పక్క రచయితలు. రచయితల సహకారం వర్ణనాతీతం. 10 సంవత్సరాల నుండి మా మధ్య బంధం మానసిక బంధం, జన్మ జన్మల బంధం అనిపిస్తుంది. ఎందుకంటే పత్రికకు ఇది ఉంటే బావుంటుంది అని నేను అనుకోవడం, వారిని అడగడం, వారు అలాగే అనడం, అంతే, అలాగే సాగుతోంది మా మధ్య ఈ 10 సంవత్సరాలలో ఇంతమంది రచయితల భావన, నాదీ ఒక్కటే. అందరిదీ ఒకే భావన తప్ప, వేరే ఏదీ లేదు. అందరికీ సమాజానికి ఏదైనా మంచి అందివ్వాలన్న తపన మాత్రమే. అందుకని నాకనిపిస్తుంది మాది అందరిదీ వసుధైక కుటుంబం అని అనిపిస్తుంది.

మీ అందరి సహకారం ఎప్పటికీ ఇలాగే ఉండాలని, పాఠకులు తమ సూచనలతో, సహకారాలతో ఎప్పుడూ మాకు అండగా ఉండాలని కోరుకుంటూ ... రచయితలు వ్రాసే ప్రతీ అక్షరం ఈ తరం ప్రజలే కాక, ఇక ముందు తర తరాల ప్రజలు కూడా ఈ పత్రికలో విషయాలు తెలుసుకోవాలని, ఈ చైతన్యం పత్రిక చిర స్థాయిగా ప్రజలందరి మనస్సులలోను నిలిచి, ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలి అని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను. రచయితలు వ్రాసే రచనలు ప్రజలకు ఆదర్శం కావాలని కోరుకుంటున్నాను.

.. విజయీభవ ..

తీగవరపు శాంతి
ఎడిటర్



"అందగానే ఆత్రంగా ప్రతీ పేజీ చదివి నేను ఆస్వాదించే అసమానమైన పత్రిక చైతన్యం...సంకల్పబలం...మన ఈ అభిమాన పత్రిక 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నా శుభాభినందనలు అందజేస్తున్నాను. శాంతి గారి ప్రతిభాపాటవాలకి అబ్బురపడుతూ, అభినందిస్తూ చైతన్యం మరింత ఉత్సాహంతో, ఉత్తేజంతో కలకాలం ముందుకు సాగాలని కోరుకుంటున్నాను."

**- వంగూరి చిట్టెన్ రాజు
(వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా)**



# దశవర్ష శుభాకాంక్షలు

## ఎలెక్ట్రాన్



చైతన్యం సంకల్పబలం అంతర్జాల మాసపత్రిక ఈ ప్లవనామ సంవత్సర దసరా నాటికి పదవ సంవత్సరం పూర్తి చేసుకొంటున్న సందర్భంగా పాఠకమహాశయులకు, సహరచయితలకు/ రచయిత్రులకు/సంపాదకురాలు శ్రీమతి శాంతిగారికి, తదితర సాంకేతిక నిపుణులకు దశవర్ష శుభాకాంక్షలు.

మా మేనల్లుడు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నప్పుడు 2015లో నేను అక్కడకి వెళ్ళి ఓ మూడు నెలలు గడిపాను. మా అక్కయ్య అప్పుడు కేన్సర్ వ్యాధితో బాధపడుతోన్న కారణంగా తోడుగా ఉండడం కోసం వెళ్ళి ఉన్నాను. కవన శర్మగారి ఇంటి చిరునామా రచనశాయిగారి ద్వారా తెలుసుకొని, ఓ ఆదివారం మా మేనల్లుణ్ణి తీసుకొని శర్మగారిని కలిశాను. ఓ గంటన్నరసేపు ఆంధ్రవిశ్వవిద్యాలయం కబుర్లు చెప్పుకొన్నాం. సమకాలీనులమే తప్ప మాకు అప్పట్లో పరిచయం లేదు. ఆయన ఇంజనీరింగ్ విద్యార్థి, నేను ఎమ్.ఎస్సి. అప్లైడ్ ఫిజిక్స్ విద్యార్థిని. అయితే విశ్వవిద్యాలయ ముఖ్య ప్రాంగణంలో ఇంజనీరిగ్ విద్యార్థులు సర్వే పరికరాలు తీసుకొని కొలతలు తీసుకొనేవారు. ప్రత్యేకించి మా అప్లైడ్ ఫిజిక్స్ భవనం ముందు ఇంజనీరింగ్ విద్యార్థులు పోగుపడడానికి కారణం- మా భవనానికి పక్కనే షష్ఠిపూర్తి మహల్ అని విద్యార్థినుల విశ్రాంతి మందిరం ఉండేది. ఈ సంగతే శర్మగారు నవ్వుతూ జ్ఞాపకం చేశారు.

తర్వాత కథల పట్ల సంభాషణ మళ్ళింది. "నా శ్రీమతి మీ అభిమాని" అంటూ విజయల-

క్ష్మి గారిని పరిచయం చేశారు. శ్రీమతి శర్మగారు పుస్తకాల రాక్ లో వెదికి, రచన శాయిగారి అధ్వ-ర్యంలో వెలువడిన నా మొదటి కథాసంకలనం 'నేలమీది నక్ష-త్రాలు' తీసుకువచ్చి, ముందున్న కాఫీ బల్లమీద ఉంచారు. "నేన-న్నదానికి సాక్ష్యం ఎలక్ట్రాన్ గారూ!" అన్నారు శర్మ గారు నవ్వుతూ. ఆ సందర్భంలో శర్మగారు చైతన్యం సంకల్పబలం ప్రస్తావన తెచ్చి, తానందులో ప్రతినెలా ధారావా-హికంగా విజ్ఞానశాస్త్ర విషయాలపై /అంశాలపై వ్యాసాలు రాస్తున్నా-రని చెప్పి, "రమణారావు గారూ! మీరు కూడా ఈ వెబ్ మాసప-త్రికకు కథలేమైనా పంపరాదూ? మీరు రాయగలరు కాబట్టే మి-మ్మల్ని అడుగుతున్నాను. మీరు సరేనంటే పరిచయం చేస్తాను," అన్నారు.

రింగ్ కనెక్షన్ అవలేదు. అప్పుడు ఆయన నా గురించి క్లుప్తంగా రాసి శాంతిగారికి మైల్ పెట్టారు. ఆ సాయంత్రం శాంతిగారు నా మొబైల్ కి ఫోన్ చేశారు. "నేను వచ్చేనెల మొ-దటివారానికల్లా వరంగల్ చేరే అవకాశముంది. నేను అక్కడి-కి చేరగానే ఫోన్ చేస్తాను." అని శాంతిగారితో చెప్పాను. రెండవ వారం రెండో రోజునే ఆవిడే నాకు ఫోన్ చేసి, "వరంగల్ వచ్చేశార-నుకొంటాను." అన్నారు.

"కవన శర్మగారు మీ గురించి, మీరు ప్రచురిస్తున్న వెబ్ పత్రికను గురించి చెప్పారు. శర్మగారిం-ట్లో ఒకటి రెండు అచ్చుప్రతులు చూపించారు. ఆధ్యాత్మిక, సం-స్కృతిక, సంప్రదాయ రీతులు అధికపాళ్లలో కనబడ్డాయి. శర్మ-గారు, వేమూరి వేంకటేశ్వర రావు గారు సాంకేతిక, విజ్ఞాన శాస్త్ర విషయాలపై రాస్తున్నారు. నాకు ఆ ద్వారం మూసుకు పోయిన-ట్లే. ఒక్క విషయం చెప్పండి. నా నుండి ఏ తరహా కథలు మీరు ఆశిస్తున్నారు?" అని అడిగాను. అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలు కదా?

"నేటి విద్యారంగం తిరోగమ-నం చేస్తోంది. అందుకని మన విద్యావిధానాలపై మీరు కథలు రాస్తే బావుంటుంది," అన్నారు శాంతి గారు.

"ఏదో ఒక ఇతివృత్తం ఇచ్చి వ్యాసం వ్రాయమన్నదానికి, కథ వ్రాయమన్నదానికి చాలా అం-తరముంటుంది. అందులోనూ నెలనెలా ఒకే అంశం చుట్టూ కథలు వ్రాయటమంటే చాలా పరిమితులుంటాయి. లక్ష్యం చెదిరి, దారి తప్పి వేరువిషయా-ల్లోకి జారిపోవడం తటస్థిస్తుంది. అందుచేత వైవిధ్యతకోసం ఇత-రమైన కథలు కొన్ని వ్రాయడా-నికి నాకు అవకాశముండాలి," అన్నాను. శాంతిగారు సరేనన్నా-రు. ఈ విధంగా నేను చైతన్యం సంకల్పబలంలో రచనలు చేయడం ఆరంభమైంది.

మార్చి 2015 చైతన్యం సంక-ల్పబలం పత్రికలో నా మొదటి కథ "కఠినంగా దిద్దకు" ప్రచురి-తమైంది. పదవీ విరమణ 1995 డిసెంబరు 31వ తారీఖున చేసినా (ఓ.ఎన్.జి.సి. ముంబై సముద్ర ప్రాజెక్టు లో గ్రూప్ జనరల్ మే-నేజరుగా, అన్వేషణాధిపతి-గా)2000 సంవత్సరం వరకూ నేను ముంబైలోనే ఉండిపోయా-ను. మా ఓ.ఎన్.జి.సి(ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరే-షన్ లిమిటెడ్) అనుబంధసంస్థ అయిన ఐ.ఒ.జి.పి.టి లో( ఇన్స్టి-ట్యూట్ ఆఫ్ ఆయిల్ అండ్ గ్యాస్ ప్రొడక్షన్ టెక్నాలజీ) అప్పుడప్పు-డు ముడి చమురు స్థావరాలని కనుగొనే శాస్త్ర, సాంకేతిక విష-యాలపై ఉపన్యాసాలిచ్చే వాడిని. ఆ సమయంలోనే పూణే లోని ఎమ్.ఐ .టి (మహారాష్ట్ర ఇన్స్టి-ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) లో బి.టె-క్.,ఎమ్.టెక్ విద్యార్థులకు దర్శ-కాచార్యుడిగా వెళ్ళి పెట్రోలియం సంబంధిత కోర్సులకు ఉపన్యా-

సాలిచ్చాను. తర్వాత 2000 లో రాజమండ్రికి మకాం మార్చాను. ఆ సమయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు డెల్టా స్టడీస్ ఇన్స్టిట్యూట్ అని ఒక పరిశోధనా విభాగాన్ని నెలకొల్పి, ఎమ్.టెక్. పెట్రోలియం కోర్సు ప్రారంభించింది. అప్పుడు నేను ఆ సంస్థలో ఒకరెండున్నర సంవత్సరాలు పని చేయడం జరిగింది. మధ్యలో బరంపురం విశ్వవిద్యాలయంలో కూడా పాఠాలు చెప్పడం జరిగింది. పరీక్షల నిర్వహణలో ఉన్నసాధకబాధకాలు నా ఈ మొదటి కథ "కఠినంగా దిద్దకు" వెనుక దాగి ఉన్నాయి. విద్యార్థులకు లైబ్రరీకి పోయి సంబంధిత పుస్తకాలు చదివే అలవాటు లేదు. కనీసం నిర్ధారిత సాంకేతిక, శాస్త్ర పాఠ్యపుస్తకాల్నిపరామర్శించే అలవాటు లేదు. పాఠం చెప్తున్నప్పుడు నోట్సు రాసుకోరు. "సర్! మీరు చెప్పే ప్రతిపాఠానికీ కంప్యూటర్ లో నోట్స్ రాసిస్తే, మా పెన్ డ్రైవ్ లోకి దించుకుంటాం!" ఇదీ వరస.

కవనశర్మగారు ఫోన్ చేశారు. "ఈ వైఖరి దేశమంతటా ప్రబలి పోయింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ కూడా అతీతం కాదు మీ కథ శీర్షిక చాలు- నేటి విద్యావిధానాన్ని తెలియచేయడానికి!" అని కితాబిచ్చారు. ఈ మాటలతో నాకు కొండంత ధైర్యమొచ్చింది. ఆ మార్చి 2015 నుంచీ ఈ నాటివరకూ ప్రతినెలా నేను పంపే కథలను శాంతిగారు ప్రచురిస్తూ వచ్చారు. తర్ఫీదు పొందిన పంతుళ్ళ కొరత గురించి, ఉన్నా, వారి అశ్రద్ధ గురించి, పాఠశాలల్లో విద్యార్థులు కూర్చోడానికి ఫర్నిచర్ లేమి గురించి, మరుగు దొడ్లు లేకపోవడం గురించి, తాగునీటి సదుపాయం లేకపోవడం గురించి, మధ్యాహ్న భోజనాల గురించి-ఇలా ఎన్నో విషయాలపై కథలు పంపడం జరిగింది. సంచార ప్రయోగశాలల గురించి ఒక కథ వ్రాసాను.

విద్యార్థినీ, విద్యార్థుల్లో వయసుతో సహజసిద్ధంగా కొన్ని మనోవికారాలు కలుగుతాయి. వాటిని కొంత హాస్యవ్యంగ్య ధోరణుల్లో ప్రస్తావించి కథలు వ్రాయడం జరిగింది. నిముషం ఆలశ్యమైనా పరీక్షాకేంద్రాల్లో ప్రవేశార్హత లేకపోవడం లాంటి తెలివితక్కువ నియమావళి గురించి కొన్ని కథలు అల్లాను.

అయితే ఇదే గిరి గీసుకొని వ్రాయకుండా వైవిధ్యతకోసం కొన్నికథల్ని వ్రాసాను. చైతన్యంలో ప్రచురించబడ్డ 'ఇది వివక్ష కాదు, శాస్త్రాంగనలు',అనే కథల్ని ప్రతిలిపిలో ఉంచాను. వేలకొద్దీ పాఠకులు చదివారు. స్వోత్కర్ష కాదు కానీ ఈ నాటికి ఎవరో ఒకరు ప్రశంసలు అందచేస్తూనే ఉన్నారు. మతలబుల మనిషి, మధ్యయింటి మిధ్య, మల్లప పరాజు కూతురు పెళ్లి, ఓ రచయిత కథ, స్వయంవరం వగైరా కథలు దారి మళ్లించి వ్రాసిన కథలు. వాణిశ్రీ అను కలంపేరుతో కథలు వ్రాసే శ్రీ సి.హెచ్. శివరామ ప్రసాద్ గారు ప్రతి ఏటా సీనియర్ రచయితల కథలతో "మా కథలు" అనే కథాసంకలనాలు తీసుకువస్తున్నారు, చైతన్యం సంకల్పబలంలో ప్రచురితమైన కొన్ని కథల్ని ఈ సంకలనాల్లో తీసుకురావడం జరిగింది.

పది వసంతాలు జరుపుకొన్న చైతన్యం సంకల్పబలం పత్రికను శాంతిగారు ఇటీవలే దృశ్య శ్రవణ మాధ్యమంలో కూడా తీసుకు రావడం ముదావహం. అనుభవంతో ఈ దృశ్య శ్రవణమాధ్యపు సంచిక కూడా సాంకేతిక పరంగా పరిణితి చెందాలని ఆశిస్తూ, శ్రీమతి శాంతిగారి అకుంఠిత దీక్షను అభినందిస్తూ.......

ఎలక్ట్రాన్

# 10 వ వార్షికోత్సవ" అభినందనలు

"చైతన్యం మాస పత్రికకి 10 వ వార్షికోత్సవ" అభినందనలు:-

ఎడిటర్ శ్రీమతి శాంతిగారితో పాటుగా.. తోటి రైటర్స్ రచయితలు,రచయిత్రులు అందరికి నమస్కారము తెలియచేస్తున్నాను.ఈ అక్టోబర్ నెల దసరాలకి "చైతన్యం మాస పత్రిక 10 వ వార్షికోత్సవాన్ని" జరుపుకుంటోంది అంటే నిజంగా ఎంతో సంతోషదాయక విషయము!

** ఆ "చైతన్యం పత్రిక యొక్క, 10 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని" శ్రీమతి శాంతిగారికి, ఆవిడకి వెన్నంటే వుండి,ఆ పత్రిక ఎదుగుదలకు ఎంతగానో సహకరిస్తున్న వారి హస్బెండ్ శ్రీ ప్రసాద్ గారికి, వారి కుటుంబ సభ్యులు అందరికి కూడా..'హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు' తెలియ చేస్తున్నాను!

"ఈ సోషల్ మీడియా హల్చల్ చేసే,ఈ యుగంలో".. జనులు అనుకునే మాటనే తీసుకుని, నిజం చెప్పాలంటే?చాలా మందిలో నవల్సు, పత్రికలు-,ఇతర మాగజైనులు చదివే అలవాటు, ఆసక్తి తగ్గిన టైం లో..



శ్రీమతి శాంతి గారు ఏ మాత్రం వెరవకుండా తనకున్న అభిలాష, ఇంట్రస్టుల మేర ఒక గట్టి సంకల్పంగా..సామాజిక విలువల అంశాలు కొన్ని అయినా ప్రజలకు చేరాలి అనే అభిప్రాయంగా, 2011 వ సంవత్సరంలో "ఈ చైతన్యం సంకల్పబలం అనే మాస పత్రికను" ఆవిష్కరింప చేసి, రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజల అందరికి అందుబాటులోకి తేవడం అన్నది ఎంతో సాహసోపేతమైన నిర్ణయమే, అని ప్రతీ పాఠకుడు అంగీకరించా-

ల్సిందే!

అంతే కాదు! మా అదృష్టమో-,మా రచనలు సహితం పాఠ-కులకు చేరడం కోసమో అన్న-ట్టు.. "చైతన్యం మాస పత్రిక" ప్రారంభం నుండి, నేను అయితే 'మిస్ మేఘమాలా IAS ' అనే కథను, ఒక సీరియల్ రూపకంగా రాసి, అందు అందివ్వ గలగడం నా సుకృతంగా భావిస్తున్నాను.

ఆ సీరియల్ సంపూర్ణం అయిన తర్వాత, "నేను లోక్ సత్తా రాజకీయ పార్టీ యందు ముఖ్య బాధ్యత లో వున్న కారణం గ" కొన్నాళ్ళు వీలు కాక, కొంత గ్యాప్ వచ్చినా.. తిరిగి, ఈ మధ్యన "సినిమా" ఆర్టికల్ ని ఇప్పటివ-రకు రాస్తూ ఉండడం, అందు 'కరోనా వైరస్ ముఖ్య అంశ విష-యాలను సహితం చేర్చి' పాఠకు-లకు అందివ్వడం నా అదృష్టం గా భావిస్తున్నాను!

**ఆ అవకాశం కలిగించి, ఒక రచయితగా ఇప్పటికీ నన్ను ఎంతగానో ప్రోత్సహిస్తున్న ఎడిటర్ శ్రీమతి శాంతిగారికి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను!

*అలాగే! నా రచనను మెచ్చి, మరింత ముందుకు నడిపిస్తున్న పాఠకులు అందరికి కూడా.. నా అభిమానాన్ని, థాంక్స్ ని ఈ పత్రిక రూపకముగా తెలియ చేసుకుం-టున్నాను.

శ్రీమతి శాంతిగారు, "ఆ చైతన్యం పత్రికను" ముందులో కొన్ని సంవత్సరాల పాటు, 'పుస్తక రూపంలో ' పాఠకులకు అందించి, వారందరి అభిమా-నాన్ని చూరగొంటున్న సమయ-ములోనే..

ప్రపంచం లోని, చాలా కంట్రీల తెలుగు ప్రజలకు కూడా మ్యాగ-జైన్ ని చేరనిస్తే బావుంటుందనే సదుద్దేశ్యంతో.. ఇప్పుడు "ఆన్ లైన్ ద్వారా" ఈ చైతన్యం మాస పత్రికను నడపగలగడం అంటే, ఆవిడ మరింత విజయంతో ముందడుగు వేస్తున్నట్టేను!

*చైతన్యం మాస పత్రికని, సమ-ర్థవంతంగా ప్రచురిస్తూనే.. కొత్త పంథాలో 'చైతన్యం వీడియో వి-ధానాన్ని ప్రారంభించడమే గాకా' దానికి "First Ever Video Magzaine, వరల్డ్ రికార్డ్ టైటిల్ ని" పొందడంతో పాటుగా ..

"ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్,ఉమన్ ఓనర్ పబ్లిషర్ ఎడిటర్ వరల్డ్ రికార్డ్" అవార్డు-లను సహితం పొందడం జరి-గిందంటే, శాంతిగారి ప్రతిభను తప్పక కొనియాడవలసిందెను!

*అంతేకాదు! ఆ ఫస్ట్ వీడియోలో పాలు పంచుకున్న ముఖ్య రచ-యతలు కూడా "ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫి-కెటలు పొందగలగడమే గాకా, అందు ఒక రచయిత్రిగా నేను నూ ఉండడం ఎంతో ఆనందాన్ని కలిగించింది.

**ఈ అక్టోబర్ నెల, " చైతన్యం 10 వార్షికోత్సవ పండుగ మాస పత్రికలో " నా మనోభావాలను, నా సంతోషాన్ని వ్యక్తం చేయగలి-గినందుకు,నేను ఎంతో హ్యాపీ గా ఫీల్ అవ్వడంతో పాటుగా..

*ఎడిటర్ శ్రీమతి శాంతి గారికి, "ఆల్ ది బెస్ట్ తెలియ చేస్తూ".. చైతన్యం ఆన్ లైన్ మాస పత్రిక, చైతన్యం వీడియో లు, మరింత గా పాఠకుల అభిమానాన్ని పొందుతూ, ఆవిడ అనుకున్న లక్ష్యాలను కూడా తేలికగా చేరు-కోవాలని మనస్ఫూర్తిగా కోరుకుం-టున్నాను!

నండూరి సరోజా దేవి,

(రచయిత్రి)

# నా మాట

వేదుల సుబ్రహ్మణ్యం

అందరికీ నమస్కారములు. ముందుగా "చైతన్యం – సంకల్పబలం" పత్రిక 10 వసంతాలు పూర్తి చేసికొంటూ మన్ననలూ పురస్కారాలు అందుకుంటూన్న ఈ శుభసందర్భంలో సంపాదక వర్గానికీ, ముఖ్యసారథ్యం వహిస్తూన్న శ్రీమతి శాంతిగారికీ శుభాభినందనలు తెలియ జేస్తున్నాను. వివిధ రంగాలలో కృషిచేసి ప్రజ్ఞాపాటవాలను స్వంతం చేసికొని తమ రచనలను ఈ పత్రిక ద్వారా ప్రజలకు అందిస్తూన్న రచయితలకు, రచయిత్రులకు నా అభినందనలు. వీరందరితోపాటు నాకు కూడా కొంత అవకాశమిచ్చి నా రచనలను ప్రచురించిన శ్రీమతి శాంతి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను. ఇక్కడ ఒక్క మాట చెప్పాలి. మొట్టమొదటగా నాకు ఈ పత్రికను గురించి చెప్పి శ్రీమతి శాంతిగారిని పరిచయం చేసిన వారు ప్రముఖ కథారచయిత కీ. శే. ప్రొఫెసర్ కవనశర్మ గారు. వారు నాకు ఆంతరంగిక మిత్రులు. నేను మొట్టమొదట వ్రాసిన "కనువిప్పు" అనే కథానికను చదివి శ్రీమతి శాంతిగారికి పంపించమని సలహా ఇచ్చారు. ఈ కథానిక డిసెంబరు 2014 పత్రికలో ముద్రితమైనది. అప్పటినుండి ఇప్పటివరకు ఏవో నేను అప్పుడప్పుడు పంపిన రచనలను ప్రచురిస్తూ పత్రికాసంపాదకులు నన్ను ప్రోత్సహిస్తూ వచ్చారు. ఎంతోమంది చేయితిరిగిన రచయితలూ, రచయిత్రులూ తమ తమ రచనలతో అలరిస్తూన్న ఈ పత్రికలో నాకూ కొద్దిపాటి స్థానము లభించటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ తరువాత శ్రీ ఆయినవిల్లి విఘ్నేశ్వర శతకము, మరియు సందర్భోచితంగా అప్పుడప్పుడు కూర్చిన కొన్ని పద్యరచనలు ఈ పత్రికలో ముద్రితమయ్యాయి.



నాగురించి ఒక్క మాట. నాకు సంస్కృతంలో ప్రవేశము లేదు. తెలుగుతో పరిచయం కూడ అంతంత మాత్రమే. కవికి ఉండవలసిన ప్రాథమిక భాషాజ్ఞానము, పాండిత్యము నాలో లేవు. అయినా తెలుగులో ఛందోబద్ధంగా పద్యాలను కూర్చడంలో ఆసక్తి మాత్రం మెండుగానే ఉంది. భారతీయ విజ్ఞాన సంస్థ, బెంగళూరులో ఉపాధ్యాయ వృత్తి నుండి పదవీవిరమణ చేసిన తరువాత అలవరచుకొన్న వ్యాసంగం ఇది. ఈ ప్రవృత్తిలో నన్ను పలువిధాల ప్రోత్సహించి నాకు సహకరించిన మహనీయులు ఇద్దరు. ఒకరు "మధురభారతి" బిరుదాంకితులు బ్రహ్మశ్రీ ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి గారు, ఇంకొకరు దయాల్ బాగ్ విశ్వవిద్యాలయంలో సంస్కృతశాఖాధ్యక్షులుగా పనిచేసిన బ్రహ్మశ్రీ చిలకమర్తి దుర్గాప్రసాదరావు గారు. వీరి సాంగత్యం లభించటం నా అదృష్టం. వీరిద్దరికీ నేను సర్వదా కృతజ్ఞుడను. వివిధ సాహితీరంగాలలో - వ్యాసాలు, కవితలు, చారిత్రక విశేషాలు, ఆధ్యాత్మిక భాషాజ్ఞాన వికాశమునకు తోడ్పడే పెక్కు రచనలతో ప్రతినెలా వెలివడుతూన్న ఈ పత్రికకు వ్యవస్థాపకులై, అకుంఠిత దీక్షతో సారథిగా నిల్చి నడిపిస్తూన్న శ్రీమతి శాంతి గారిని, మరొక్కసారి అభినందిస్తూ ముమ్ముందు ఈ పత్రిక విజయపతాకం ఇంకా పైయెత్తున రెపరెపలాడుతూ ఎగరాలని ఆకాంక్షిస్తున్నాను.

# పది వసంతాల ముచ్చట్లు

## డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ

2006వ సంవత్సరంలో అమెరికాలో ఫిలాసఫీ ప్రొఫెసర్ గా పని చేసిన పందిరి కృష్ణ మోహన్ గారు రాజమహేంద్ర వరంలో ఒక సమావేశం ఏర్పాటు చేసారు. వారి తండ్రి గారు ప్రకటించిన కిన్నెర పత్రిక ( పాత ప్రతులను ) ఆరు సంపుటాలుగా ప్రచురించారు. ఆ సంపుటాల ఆవిష్కరణ , సమీక్ష సమావేశాలు మూడురోజులు నిర్వహించారు. అందులో ఒక సంపుటం మీద సమీక్ష చేయడానికి నన్ను ఆహ్వానించారు. ఆనాటి సభకు ప్రముఖ పత్రికాధి పతి పొత్తూరు వెంకటేశ్వర రావుగారు అద్యక్షులు. మరొకరు ఆధ్యాత్మిక పత్రిక సంపాదకురాలు మరొక సంపుటానికి సమీక్షకులుగా వచ్చారు. సభ పూర్తయిన తరువాత పిచ్చాపాటి మాట్లాడుకుంటూ ఉండగా నా అభిమాన ఎడిటర్ వెంకటేశ్వర రావుగారు నా సమీక్షను సమీక్షిస్తూ ," మీ శైలిలో మంచి శిల్పం ఉంది. ఇకమీరు పదవి విశ్రాంతి తీసుకుంటున్నారు కనుక ఏదైనా పత్రికకు కాలమిష్టుగా వ్రాయండి, మీరు ఎలాగు హైదరా బాద్ వచ్చేస్తున్నారు కనుక ఆ పని చేయండి. అని సలహా ఇచ్చారు. ప్రక్కనే ఉన్న ఆధ్యాత్మిక పత్రికాధిపతురాలు " ఎక్కడో ఎందుకండి, మా పత్రికకు మీకు రెండు పేజీలు ఇస్తాను . మీకు నచ్చిన కాలమ్ తీసుకోండి . " అని ఆహ్వానించారు. ఫోన్ నెంబర్లు



ఇచ్చి పుచ్చుకోవడం జరిగింది.

రాజమండ్రి నుండి హైదరాబాద్ మకాం మార్చాను. అంతకు ముందు వధూ వరణం " అను చిన్న పుస్తకానికి సహ రచయితగా పని చేసాను. ఆ గ్రంధాన్ని పద్మశ్రీ నేరెళ్ళ వేణు మాధవ్ గారు ఆవిషరించారు . ఈ గ్రంధాన్ని వై.ఎం,వి.యే సంస్థ ప్రచురించింది. ఆ గ్రంధంలో పెళ్ళి చూపులనుండి, అప్పగింతలవరకు జరిగేతంతు వివరించ బడింది. ఈ సంస్థ వారు వారి సభ్యుల, బంధువుల వివాహాలలో ఉచితంగా పంచిపెట్టే వారు. చిన్న గైడులా ఉపయోగ పడింది. ఆ గ్రంధాన్ని దగ్గర పెట్టుకుని , ప్రతి తంతు జరుగుతోందో లేదో చూస్తూ ఉండేవారు. " మీ గ్రంధం వలన మేము ఇబ్బంది పడుతున్నాం.

సమయాన్ని బట్టి కొన్ని తంతులను దాటించేసే వాళ్ళం." అని కొంతమంది బ్రాహ్మణులు నాదగ్గర వాపోయారు. ఈ గ్రంథ మా బాబయ్యగారయిన శ్రీ మంగళం పల్లి రామనరిసింహగారి చేతికి చేరింది. వారు ఈ గ్రంథం గురించి నా సోదరి, మన పత్రిక సంపాదకురాలయిన శాంతి దగ్గర ప్రస్తావించారుట. హైదరాబాద్ మకాం మార్చాను. ఇక్కడ నాకు ఎవరు తెలియదు. రాజమహేంద్ర వరంలో ఉన్న పత్రికలు, ప్రచురణ కర్తలు కోరిక మీద వ్యాసాలు పుస్తకాలు వ్రాయడం అలవాటు ఉంది. ఇక్కడికి రావడానికి ముందు గోల్లపూడి వీరాస్వామి , పముఖ ప్రచురణ కర్తలు" సాయి సచ్చరిత్ర " మరాఠి నుండి హేమాడ్ పంతు రచనకు యధా మూలానువాదం కావాలని కోరారు. ఆ గ్రంథ రచనలో ఉన్నాను.

ఆ సమయంలోనే శాంతి , ఒకరోజున "చైతన్యం -సంకల్పం "పత్రికకు రూపకల్పన రమ్మని పిలిచింది. ఆరోజు చాలామంది వచ్చారు. వాదోపవాదాలు జరిగాయి. చివరకు ఒక రూపకల్పన జరిగింది. ప్రారంభ పత్రిక సాయిబాబా చిత్రంతో ఉండాలని , సాయిచరిత్ర పత్రికలో ప్రచురించాలని, ఇతర అంశాలు ఎలా ఉండాలో నిర్ణయించారు. అప్పటికే నేను అనువదిస్తున్న సాయచరిత్ర సీరియల్ గా ప్రచురిస్తానని పత్రికాధిపతి శాంతి కోరింది. శాంతి కోరిక కాదన లేను, ప్రచురణ కర్త అనుమతి తీసుకోవాలని భావించి మౌనంగానే, "తరువాత చెబుతాను" అని బయటికి వచ్చేసాను. రాత్రి ప్రచురణ కర్తలకు ఫోన్ చేసి అడిగాను. మీరు మరోకరూపంలో ప్రచురించుకోవచ్చుగాని, యధాతధంగా పత్రికలో ప్రచురించడానికి వీలు లేదు" అని చెప్పారు. ఆ రాత్రి బాబా నాకు ఒక మార్గ చూపించాడు. "షిరిడీ కథలు" అనుపేరుతో సాయి సచ్చరిత్రలోని అరపై సంఘటనలకు కథా శిల్పంతో వరుసగా ప్రచురించ బడింది. రెండు మూడు కథలు ప్రచురణ జరిగే వరకు భయంగానే ఉంది. భక్తులు ఒక విధానంలో చదువుకునే వారికి వేరోక శిల్పాన్ని స్వీకరిస్తారా! అని అనుమానం. పాఠకులనుండి వచ్చిన ప్రసంసలు. సన్నిహితుల అభినందనలతో రచన నిరాటంకంగా జరిగింది. పెద్దలు పోత్తురు వెంకటేశ్వర రావుగారి ఆశీర్వచనంతో కాలమిష్టుగా మారాను. తరువాత ప్రచురణ కర్తలు " సాయి సచ్చరిత్ర" ప్రచురించారు. చైతన్యం పత్రికలో వచ్చిన ప్రచారం వలన ఇప్పటికి మూడు ప్రచురణలు జరిగాయి.

తరువాత పైన చెప్పిన వధూవరణం గ్రంధం చూసి శాంతి " సంస్కారాలమీద ప్రత్యేక వ్యాసం" వ్రాయమని అడిగింది. నేను స్మార్త పండితుడను కాను. అయినా "పత్రికా రచయితకు అన్ని రావాలని లేదు. " అన్న పొత్తూరు వారి అభిప్రాయం మేరకు వ్యాసరచనకు అంగీకరించాను. గ్రంథ సహాయం ,పండితుల అభిప్రాయాలు తీసుకుని , శాస్త్రీయ దృక్పధాన్ని మేళవించి " సంస్కారాలు -శాస్త్రీయత" అనుపేరుతో వ్యాస పరంపర రచించడం జరిగింది. పాఠకులు చక్కగా స్వీకరించారు. వారికి నాకృతజ్ఞతలు.

ప్రబంధ సాహిత్యాన్ని వచనంగా అందించాలనే అభిప్రాయంతో శ్రీ నాథ కవి రచించిన "కాశీ ఖండాన్ని" వచనంలోకి అనువదించి చైతన్య పత్రికకు అందించడంజరిగింది. మధ్యలో కొన్ని చిన్న కథలు వ్రాసాను. ఈ మధ్యన వ్యాసుని స్కాందపురాణాన్ని గొల్లపూడి వారికి తెలుగులో అనువాదం చేస్తున్నాను. సుమారు మూడు సంపుటాలలో రానుంది. ఆ గ్రంథం నుండి " పూరి జనార్ధన స్వామి వైభవం" అను వ్యాసం సీరియల్ గా ప్రచురించబడుతోంది. మన చైతన్యం పత్రిక స్థాయి చూసి ప్రచురణ కర్తలు ఈ వ్యాసాన్ని ముందుగానే ప్రచురించడానికి అంగీకరించడం విశేషం.

గత పది సంవత్సరాలుగా అవిఛిన్నంగా నా రచనలు ప్రచురిస్తున్న నా సోదరి శాంతికి, బావగారికి, పాఠకులకి కృతజ్ఞతలు.

భవదీయుడు---

డా- పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ.

94 90 87 33 65.

## గడచిన 9 సంవత్సరాలలో పత్రిక సంపాదకురాలితో ముఖాముఖీలు నిర్వహించబడ్డ ప్రముఖులు. ( 2011 సంవత్సరం నుండి తేదీల క్రమంలో)

శ్రీ మురళీమోహన్ (Cine Actor)

శ్రీ ప్రసాదరావు MD, RTC

శ్రీ ఎ.ఎల్.నితిన్ కుమార్ TV Producer

శ్రీ కనుమూరి బాపిరాజు ((Ex Minister)

Ms మహిత పామరాజు (సివిల్స్)

శ్రీమతి గీతా రెడ్డి

Ms షాహిన్ (TV9)

Ms సుధ (TV5)

Ms గోపిశెట్టి కీర్తి (TV5)

Ms జయ ( TV9)

Ms సంధ్యాభవాని (TV news reader)

Ms నర్మద News Reader

డా. కె. విజయ

శ్రీమతి వాణీ జయరాం

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి

శ్రీ మంగళంపల్లి బాలమురళికృష్ణ

శ్రీ అనురాగ్ శర్మ IPS

శ్రీమతి జమున (Cine Actor)

శ్రీ జయప్రకాష్ నారాయణ

శ్రీ శ్రీరాం (Indian Idol Winner)

శ్రీ రంగనాథ్ (Cine Actor)

Ms కావ్య, Filght Test Engineer, USA

శ్రీ వంగూరి చిట్టెంరాజు USA

శ్రీ పి హరీష్ Indian Consul General(Houston)

శ్రీ తోటకూర ప్రసాద్ (Ex TANA President)

శ్రీ నూకల చినసత్యనారాయణ

శ్రీ సి రామచంద్రయ్య (Ex Minister)

శ్రీ రాజ నరసింహ (Ex Dy CM)

డా. అనంతలక్ష్మి

శ్రీ అశోక్ బాబు (NGO Leader)

శ్రీమతి కె కవిత (Ex M.P.)

Ms దివ్య, Duke University , USA

శ్రీమతి నూకల భానుశ్రీ (TV Artist)

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (Ex Home Minister)

శ్రీ భువనచంద్ర



# గత తొమ్మిది సంవత్సరాలుగా పత్రిక ప్రగతిలో పాలుపంచుకున్న రచయిత(త్రు)లు

### 2011 వ సంవత్సరం నుండి తేదీల వరుస క్రమంలో (In Chronological Order)

1) శ్రీ చాగంటి కోటేశ్వర శర్మ (ఆశీస్సులు)
2) శ్రీ ముదిగొండ శివప్రసాద్ (శుభాకాంక్షలు)
3) శ్రీమతి మంగళంపల్లి రాధా శ్రీహరి
4) డా. ద్వా.నా. శాస్త్రి
5) డా. పోచినపెద్ది వేంకట మురళీకృష్ణ
6) శ్రీ కరుణాకర్ చౌడవరపు
7) శ్రీమతి నండూరి సరోజాదేవి
8) శ్రీమతి జొన్నా రమణి
9) శ్రీమతి టి. దివ్య
10) కీ.శే. మంగళంపల్లి రామనరసింహమూర్తి
11) డా. ఎస్. కృష్ణమూర్తిశాస్త్రి
12) డా. వాసా ప్రభావతి
13) డా. తీగవరపు పూర్ణిమా స్రవంతి
14) శ్రీ కె. వి. శ్రీనివాస్
15) డా. జి. బాలసుబ్రహ్మణ్యం
16) శ్రీ వి. మధుసూదనరావు
17) శ్రీమతి సుందరవల్లి శ్రీదేవి
18) శ్రీ అంపేరాయని శేషు
19) శ్రీ కొత్త రామానందం
20) శ్రీమతి ఎన్. లక్ష్మి కర్లపాలెం
21) డా. శ్రీనివాస్
22) డా. కావూరి శ్రీనివాస్
23) శ్రీ ధరణీప్రగడ వేంకటేశ్వర శర్మ
24) శ్రీ అమరనాథ్ గురుస్వామి
25) శ్రీ తిరునగరి కృష్ణ
26) శ్రీ ముడుంబై వేంకటాచార్యులు
27) శ్రీ చిత్ర పురాణపండ
28) శ్రీ కోయిల్ కందాడై తిరుమలాచార్య
29) శ్రీమతి భారతీ శర్మ
30) ప్రో.ఎన్. రవిప్రకాష్
31) శ్రీ సన్నిధానం యజ్ఞనారాయణ మూర్తి
32) శ్రీ పురాణపండ కామేశ్వరరావు
33) డా. డి. వసంతకృష్ణ
34) డా. ఎస్ మనోహరన్
35) శ్రీ పేటేటి రత్న
36) శ్రీమతి లక్కరాజు వాణీసరోజిని
37) శ్రీమతి జి. విజయలక్ష్మి
38) శ్రీమతి ఎన్. వాణీ ప్రభాకరి
39) శ్రీ సిలువేరు సుదర్శన్
40) శ్రీమతి వాడపల్లి ఉష
41) శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రి
42) శ్రీ వి రాధాకృష్ణ శర్మ
43) శ్రీ డి.వి.హనుమంతరావు
44) శ్రీ ఆకొండి వేంకట సుబ్రహ్మణ్యశర్మ
45) శ్రీ బి. వేణుగోపాల్
45) శ్రీమతి ఎం సీతారత్నం
46) శ్రీమతి కాసుల లక్ష్మీ ఇందు
47) శ్రీమతి రాయప్రోలు భారతి
48)శ్రీ పోచినపెద్ది కామ సత్యనారాయణ
49) శ్రీమతి రేణుక

50) శ్రీమతి శనగవరపు లక్ష్మీశాస్త్రి
51) కీ.శే. వి వి ఎస్ శర్మ
52) శ్రీమతి ఇంద్రగంటి లక్ష్మి
53) శ్రీమతి చాగంటి కృష్ణకుమారి
54) శ్రీ ఎం అప్పారావు
55) కీ శే కవన శర్మ
56) శ్రీమతి పి పద్మావతి
57) డా. పి డి వి సూర్యనారాయణ
58) శ్రీ గూడూరు గోపాలకృష్ణమూర్తి
59) శ్రీ అరిపిరాల నారాయణరావు
60) డా. ఎం కె
61) శ్రీ ఎం ఎస్ ఎం సింగ్
62) శ్రీమతి కె సత్యశారద లక్ష్మీ ప్రసన్న
63) శ్రీ ఎన్ సుబ్రహ్మణ్యం
64) శ్రీమతి లక్ష్మీ భాస్కర్
65) శ్రీ భువనచంద్ర
66) శ్రీమతి ఒబిలిశెట్టి నిర్మల
67) శ్రీమతి తాళ్ళూరి లక్ష్మి
68) శ్రీమతి టి జానకి
69) శ్రీ ప్రయాగ రంగశర్మ
70) శ్రీమతి స్వరాజ్యం వెంకటరమణమ్మ
71) శ్రీమతి కొచ్చెర్లకోట శ్రీలేఖ
72) శ్రీ చంద్రయ్య
73) శ్రీ పోడూరి శ్రీనివాసరావు
74) ప్రొ. పిల్లలమఱ్ఱి జనార్దనకృష్ణ
75) శ్రీమతి కె సీతామహాలక్ష్మి
76) శ్రీమతి పిల్లలమర్రి స్వర్ణసుందరి
77) శ్రీ సాగర్
78) శ్రీ విహారి
79) శ్రీ భైతి దుర్గయ్య
80) శ్రీ ఎస్ వేదుల
81) పి రుక్మిణీనాథ శాస్త్రి
82) శ్రీ గమిని రంగయ్య
83) డా. జి పద్మజ
84) శ్రీ వి సుభాష్
85) ఎలెక్ట్రాన్ (శ్రీ పింగళి రమణారావు)
86) శ్రీ రేలంగి కుమార శంకర గౌడ్
87) చుక్క వేణుగోపాల్
88) శ్రీ వేమూరి వేంకటేశ్వరరావు
89) శ్రీమతి జొన్నలగడ్డ రామలక్ష్మి
90) వసుంధర
91) శ్రీ పాలెపు బుచ్చిరాజు
92) శ్రీమతి ఆదూరి హైమవతి
93) శ్రీ వేదుల సుబ్రహ్మణ్యం
94) శ్రీ జనార్ధన ఠాకూర్
95) శ్రీ ముప్పాక తులసిదాస్
96) శ్రీ నందుల ప్రభాకర శాస్త్రి
97) శ్రీ చాగంటి శరత్ బాబు
98) శ్రీ చిలకమర్తి దుర్గాప్రసాదరావు
99) శ్రీమతి శకుంతల భట్
100) శ్రీ శ్రీకాంత్ గడ్డిపాటి
101) శ్రీ తుమ్మూరి రాంమోహన్ రావు
102) శ్రీ గుజ్జర్లమూడి కృపాచారి
103) శ్రీమతి పి సత్యవాణి
104) శ్రీ ఆర్ శర్మ దంతుర్తి
105) శ్రీ ఇంద్రకంటి వేంకట సుబ్బారావు
106) శ్రీ జి కె అనంత సురేశ్
107) డా. పింగళి గోపి
108) శ్రీ నేమాని సూర్యనారాయణ
109) శ్రీ పాలకుర్తి రామమూర్తి
110) శ్రీమతి జొన్నలగడ్డ సరస్వతి
111) శ్రీమతి పొత్తూరి రాజ్యశ్రీ

# అభినందనలు

## కొత్త రామానందం

సోదరి శ్రీమతి తీగవరపు శాంతిగారు, మాస తెలుగు పత్రిక 'చైతన్యం సంకల్పబలం' ప్రచురణకర్తగా, సంపాదకురాలిగా ఒక దశాబ్ద కాలంగా ఓర్పుతో, నేర్పుతో, పరిజ్ఞానంతో పట్టుదలతో ముందుకు సాగుతూ, అందరి అభిమానంతో సాహిత్యరంగంలో తనదంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకున్న మహిళాశిరోమణి. రాష్ట్రములోని అనేకానేక తెలుగు రచయితలు, రచయిత్రుల సహకారం పొంది వారి వ్యాసాలను 'చైతన్యం సంకల్పబలం' లో ముద్రించి, పత్రిల స్థాయిని పెంచుకుంటూ ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన శ్రీమతి శాంతిగారికి, వారి సంపాదకవర్గానికి శుభాకాంక్షలు.



తెలుగుసాహిత్యంలోని బహువిధ కోవిదులు, నిష్ణాతుల రచనలు ఈ దశాబ్ద కాలంలో విడుదలైన 120 సంచికలలో పొందుపరిచారు. పాఠకులకు చక్కటి సమాచారాన్ని అందజేశాయి. చక్కటి తెలుగులో పాఠకుల మనోభావాలు, ఆకాంక్షలు దృష్టిలో ఉంచుకుని చేసిన రచనలు పాఠకులకు చాలా బాగా నచ్చి ప్రశంసలు పత్రిక ద్వారా తెలుపడం ముదావహం. నేటి సమాజానికి కావలసిన విషయాలను ప్రతి నెలా సంచికలో పొందుపరుస్తూ, సకాలంలో ముద్రింపచేసి పాఠక మహాశయులకు అందించిన సేవ కొనియాడతగినది. ఆమె దీక్ష కడు ప్రశంసనీయం. ఆమె ఓపిక, కఠిన పరిశ్రమ, అంకిత భావం శ్లాఘనీయం.

కొత్త విషయాలు తెలియపరచడంలో, అనుబంధాల్ని పెంచడంలో, ఆదర్శాలు నింపడంలో, విజ్ఞానం పంచడంలో చైతన్యం పత్రిక ఎప్పుడూ ముందుంటున్నది. ఇది నిజం. పాఠకుల అభీష్టాన్ని తన అభీష్టంగా భావించి సేవలు అందిస్తున్న నిస్వార్థ శ్రామికురా-

లు మన శాంతి గారు. గులాబీ అందం కన్నా, సంపంగి సువాసన కన్నా, మల్లెల పరిమళాల కన్నా, చైతన్యం పత్రిక మాకు మిన్న.

పత్రిక జీవితం ఎవరికీ అందంగా చెక్కిన శిల్పంకాదు. మనమే స్వయంకృషితో మలచుకోవాలి. పాఠకుల ఆకాంక్షలు నెరవేర్చడానికి దిక్సూచి ఆత్మవిశ్వాసం. అట్టి ఆత్మవిశ్వాసంతో, నేర్పుతో, శ్రమతో అతి సుందరమైన మాసపత్రికకు సారథ్యం వహిస్తున్న సోదరి శాంతిగారికి జోహార్లు. అమృతం దొరికితే పంచుకునేవాళ్ళు మన దేవతలు. అదే అమృతం మన శాంతిగారికి లభిస్తే ప్రథమంగా తన పాఠక మహాశయులకు పంచిపెట్టి సంతృప్తి చెందే మహనీయురాలు.

అందరూ చదవాలి, అందరూ మెచ్చుకోవాలి అనే ఆకాంక్షతో, దృఢ సంకల్పంతో, ముందు చూపుతో తన శ్రేయోభిలాషులను సంప్రదించి చక్కటి ప్రణాళికకు రూపకల్పన చేసి 2011 వ సంవత్సరం అక్టోబరులో మొదటి సంపుటితో, అమ్మవారి దీవెనలు, కృపతో విడుదల చేయడం, ఇప్పటివరకూ అనగా ఒక దశాబ్ద కాలం ప్రతి నెలా సుందరంగా రూపుదిద్దుకుని, ప్రచురింపబడడం, పాఠకుల సంఖ్యా పెరుగుతూ ఉండడం, ఆమె ప్రతిభకు ఒక నిదర్శనం.

బహు అంశాలతో అత్యుత్తమ రచనలు ఎంపిక చేసి, ఆకర్షణీయమైన రంగురంగుల చిత్రాలతో, ప్రతినెలా సకాలంలో పత్రికను అందించటం ఒక ఎత్తైతే, ప్రారంభించి ఒక సంవత్సరం కూడా తిరక్కుండానే, ఆన్ లైన్ డిజిటల్ సంచికను కూడా ప్రారంభించడం ఒక విజనరీకే సాధ్యం. ఈ డిజిటల్ ఎడిషన్ ద్వారా చరవాణిలో, కంప్యూటర్ లో పత్రిక చదువుకునే సౌలభ్యం, అదీ ఉచితంగా చదువుకునే సౌకర్యం అందజేసిన ఘనత శ్రీమతి శాంతిగారికే దక్కింది. సాధించినవాటితో సంతృప్తి చెందక, పాఠకులకు ఇంకా ఏదో చేయాలనే తపనతో, ఇంకొక కొత్త ప్రయోగం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. అదే మన 'చైతన్యం సంకల్పబలం' వీడియో ఎడిషన్. ఈ ప్లవ నామ సంవత్సర ఉగాది, అంటే ఏప్రిల్ 2021 నుండి మొదలైన ఈ వీడియో ఎడిషన్ పరంపర ఎంతో విజయవంతమవడం అంనందదాయకం. ఆమె సృజనాత్మతకు హాట్సాఫ్'.

నూతన పంథాలో నడిపిస్తున్న చైతన్యం పత్రిక యాజమాన్యానికి అరుదైన రెండు గౌరవాలు లభించడం సంతోషదాయకం. మొదటిది ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, రెండవది ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ - ఈ సంస్థలు ఎంపిక చేసిన రికార్డులకు చైతన్యం పత్రిక ఎంపిక కావడం. పది సంవత్సరాలకు పైగా ఒక మహిళ పత్రికను ప్రచురించి సంపాదకీయం నెరపడం ఒక రికార్డ్ అయితే రెండవది మొట్టమొదటి వీడియో మ్యాగజైన్ గా చైతన్యం సంకల్పబలం నిలవడం. ఈ పురస్కారాలు ఆమె కృషికి సరియైన గుర్తింపు మరియు ఆమె శ్రమకు లభించిన మేటి గౌరవం. ఇంకో విశేషం ఏమిటంటే ఈ ప్రారంభ వీడియో సంచికలో పాలు పంచుకున్న రచయిత, రచయిత్రులకు అందరికీ ఈ పురస్కారాలు లభించడం, ప్రశంసా పత్రాలు లభించడం. ఇంతకంటే మించిన గౌరవం ఇంకేముంటుందీ!

సోదరి శాంతిగారు అందరినీ కలుపుకుపోయే మనస్త-

త్వం కల స్త్రీమూర్తి మాట్లాడేటప్పుడు మర్యాదగా మాట్లాడతారు. అడిగేటప్పుడు ఆప్యాయతతో అడుగుతారు. వినేటప్పుడు వినయంతో వింటారు. సమాధానం చెప్పేటప్పుడు సంస్కారంతో చెప్పడంలో వారికి వారే సాటి. కళ్ళల్లో వెలుగుతో, పెదవులపై చిరునవ్వుతో, గుండెనిండా నమ్మకంతో ఆశాజనకంగా ధైర్యముంటే దేనినైనా సాధించవచ్చును అనే ధ్యేయంతో ముందుకు సాగడం మనందరికీ ఆనందదాయకం. అయితే ఆమె ధైర్యానికి ఆత్మవిశ్వాసం కావాలి. శారీరక దృఢత్వం కంటే మానసిక స్థిరత్వం గొప్పది. అమ్మవారి దీవెనలు ఆమెపై ఎప్పుడూ వర్షించడంవల్ల ఆమె ఎల్లవేళలా విజయబాటలో నడుస్తున్న వనితా, మీ ధ్యేయం అభినందనీయం, మీ స్ఫూర్తి ఆచరణీయం, మీ మార్గం అనుసరణీయం. నిరంతర గమనం వలననే సూరీడు తేజోసంపన్నుడయ్యాడు. నిరంతరం శ్రమిస్తేనే అనుకున్నది సాధించవచ్చు అని నిరూపించిన ధైర్యశాలి మన శాంతిగారు. వారికీ, వారి కుటుంబ సభ్యులందరికీ హృదయ పూర్వక శుభాభినందనలు. కచ్చితమైన లక్ష్యానికి కఠినమైన శ్రమ తోడైతే ఉన్నతస్థానం అందుకోవడం సాధ్యమే. ధైర్యంగా ముందుకు సాగుతూ తమ కలలన్నింటినీ నిజం చేసుకుంటున్న మిమ్మల్ని చూసి గర్వపడుతున్నాం.


ఈ దశాబ్దకాలంలో విడుదలయిన అన్ని సంచికలలో ఒక రచయితగా అనేక వ్యాసాలూ వ్రాసి పంపే అదృష్టం నాకు దక్కింది. పండగలు-వాటి ప్రాశస్త్యం, తెలుగు నెలలు - వాటి విశిష్టత, దేవాలయ దర్శనము - తీర్థయాత్రలు వగైరా వ్యాసాలు గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రచురితమవ్వడం, వాటిని చదివి సదా నన్ను ప్రోత్సహించడం సంతోషదాయకంగా వున్నది. ప్రస్తుతం నా ధారావాహికం 'సప్త మోక్షనగరాలు' ప్రచురితమవుతోంది.

ఇక ముగింపుగా చైతన్యం సంచికలో వివిధ అంశాలు పాఠకులకు ఉత్సాహం రేకిస్తున్నాయి. కొన్ని ఆత్మీయమౌతున్నాయి. కొన్ని రచనలు చదవడంవల్ల మనలో సానుకూల దృక్పథం పెంపొంది విజయబాటలో పయనింపజేస్తున్నట్లు పాఠకులు తెలుపుతున్నారు. చక్కని తెలుగుభాషలో విడుదల అవుతున్నది చైతన్యం సంకల్పబలం పత్రిక. అమ్మ ప్రేమలా స్వచ్ఛమైనది. అమృతం కంటే విలువైనది, మన చైతన్యం పత్రిక. ఏప్రిల్ 2021 నుండి వెలువడుతున్న వీడియో ఎడిషన్ వల్ల తెలుగు చదవడం రానివారికి, హాయిగా పనిచేసుకుంటూ వీడియో వింటూ / చూస్తూ పత్రిక లోని విషయాలు తెలుసుకునే సౌలభ్యం ఎంతో స్వాగతనీయం. 'తెలుగులో ఉందాం, తెలుగులో అందాం, తెలుగులో జీవిద్దాం, తెలుగును ప్రేమిద్దాం, మన తెలుగును కలకాలం కాపాడుకుందాం' అన్న సదాలోచన అందరిలో ఉత్పన్నమౌతుంది.

సోదరి శ్రీమతి శాంతిగారికి ఈ శుభ తరుణాన శుభాకాంక్షలు తెలుపుతూ, 'మీరు అనుకున్నది సాధించాలని, మీరు నడిచే దారి పూలబాట కావాలని' మనసారా ఆకాంక్షిస్తూ ఆ సర్వేశ్వరుడు ఆమె కృషికి ఓర్పు, వినయం, ప్రోత్సాహం, మరియు గుర్తింపు ఒసగాలని ప్రార్థిస్తూ ---

విజయోస్తు, దిగ్విజయోస్తు

కొత్త రామానందం.




## స్వగతం

పూర్తి పేరు : సరస్వతుల రామ నరసింహం

కలంపేరు : సరసి

పుట్టిన తేది : జులై 5, 1956

ఊరు : బోడపాడు, తాడేపల్లిగూడెం వద్ద,
పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.

అమ్మా నాన్నలు : వెంకటరమణమ్మ, వెంకటేశ్వర్లు

కుటుంబం : సరసి, రత్నం,
కృష్ణ చైతన్య, భారతి, వేద సంహిత
పుష్యమి, కశ్యప్, స్కంద

వృత్తి : అవిభక్త ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సహాయ కార్యదర్శి (గెజిటెడ్)గా పనిచేసి హైదరాబాదులో పదవీ విరమణ

చదివింది : ఎం.ఏ.(ఫిలాసఫి), ఎల్ఎల్.బి.

సరదాలు : కార్టూన్లు - వేలల్లో
కథలు - వందల్లో
రేడియో నాటికలు - 2
ఇతర రేడియో కార్యక్రమాలు - 15
పెయింటింగ్, సంగీతం

గుర్తింపులు :
- కార్టూన్లకు అంతర్జాతీయ అవార్డులు - 4
- జాతీయ అవార్డులు - 2
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం
- బాపు రమణ అకాడమీ (ఆత్రేయపురం) నుంచి బాపు అవార్డు
- రోటరీ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ వొకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు
- తిరుపతి సిటీఛాంబర్స్ మరియు భారత్ ఆర్ట్స్ అకాడమీలచే ఉగాది పురస్కారాలు
- విజయవాడ 'స్వరఝరి' సన్మానం
- మునిమాణిక్యం అవార్డు
- భారత్ ప్రకాశన్ అవార్డు
- సచివాలయ సాంస్కృతిక సంఘం జీవన సాఫల్య పురస్కారం
- జివిఆర్ ఫౌండేషన్ సత్కారం
- ఇవి కాక కథలకు, కార్టూన్లకు పలు బహుమతులు
- వెలువరించిన కార్టూన్ సంకలనాలు - 9
- 'నవ్య' వీక్లీలో **15** సంవత్సరాల పాటు 'మనమీదేనర్రోయ్' కార్టూన్ శీర్షిక నిర్వహణ

# శుభాకాంక్షలు

సరసి



ముప్ఫయి రోజుల్లో తెలుగులో మాట్లాడడం ఎలా? ముప్ఫయి రోజుల్లో ఇంగ్లీషులో స్పీచ్ ఇవ్వడం ఎలా? - అంటూ పుస్తకాలు వస్తున్న ఈ రోజుల్లో మనిషిలో 30రోజుల్లో చైతన్యం కలిగించటం ఎలా-అని ఓ పుస్తకం రాస్తే అంతకన్నా తెలివితక్కువ పని ఇంకోటుంటుందా? జడత్వంతో పడివున్న ఓ మనసులో చైతన్య దీపం వెలిగించడానికి ఎంతసేపు కావాలి? 30 రోజులు కాదు. మూడు సెకన్లు చాలు!!

ఒక మంచిమాట, శ్రవణానందకరమైన ఓ స్వరం, హాయిగా వీచే ఓ పిల్ల తెమ్మెర, కమనీయమైన ఓ దృశ్యం - ఇవి చాలవూ చైతన్యం ప్రభవించడానికి? అలాంటి సెకన్లు కాదు, గంటలు కాదు, రోజులు కాదు, సంవత్సరాలు ఏకంగా పది! పది సంవత్సరాలపాటు సంకల్పబలంతో లక్షలాది హృదయాల్లో చైతన్య దీపాలు వెలిగిస్తున్న ఈ పత్రికను ఎలా అభినందించాలి? కేవలం సమాజ హితానికి కట్టుబడి నిబద్ధతతో ఈ పత్రికను నిర్వహిస్తున్న నిర్వాహకుల్ని ఎలా సత్కరించాలి? నేనైతే శిరసు వంచి నమస్కారం చేస్తున్నా!

అక్షరలక్షలు ఇవ్వలేను మరి!!





# జన్మదిన శుభాకాంక్షలు

**పాలెపు బుచ్చిరాజు**

చైతన్యం-సంకల్పబలం పత్రిక పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో పత్రికకు నా శుభాకాంక్షలు. నిన్నమొన్నన్నటి దాకా తప్పటడుగులు వేస్తూ ముద్దొచ్చే చిన్నారి చిట్టి పాప ఈనాడు పదేళ్లదై, 'నాకిది కావాలి, నాకది కావాలి 'అని పేచీపెట్టి సాధించు-కునే స్థితికి వచ్చిందంటే సంతోషం కాదూ మరి! ఈ పాపతో నా అనుబంధం ఆరేడే-ళ్ల క్రిందట నా "బాలల బొమ్మలు చెప్పిన కథలు" దారావాహికతో ఆరంభం అయింది.



ఆ కథల తరవాత మరొక ధారావాహిక-"ముల్లా నసీరుద్దీన్ కథలు వచ్చాయి.". అది పూర్తయ్యాక "మన రాష్ట్రపతులు" వాహిక వచ్చింది. ప్రస్తుతం "నూట పద-ర్లు- కందాల్లో సందర కాండ" నడుస్తోం-ఇదంతా చూస్తూ ఉంటే ఈ ధార ఇలా ప్రవ-హిస్తూ ఉంటుందనే అనిపిస్తోంది.

మౌలికంగా నేను కథా రచ-యితని. సుమారుగా వందకి కథలు, గుజరాతీ, ఇంగ్లీషు నుంచి అనువాద కథలు మరెన్నో వ్యాసాలూ అచ్చయ్యాయి. "గునుపూడి కథలు" కథా సంకలనం, "వీర విక్రమార్కము" విక్రమార్కుడి సాహస యాత్రలు, "శ్రీ కృష్ణ హేల" వ్యాసాలూ పుస్తకాలుగా వచ్చాయి. ప్రస్తుతం నా కథల మీద ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఒక విద్యార్థి పీ. హెచ్. డి. చేస్తున్నారు.

తెలుగు భాషని ప్రోత్సహించే వరవడిలో తెలుగు విశ్వ విద్యాలయం – అహమ్మదాబాదు ఆంధ్ర మహాసభ కలిసి "రాష్ట్రేతరాంధ్ర రచయిత" గా గుర్తింపునిచ్చి సన్మానపత్రంతో సత్కరించారు.

పుట్టి పెరిగిన ప్రాంతం, చదువు అంతా విశాఖపట్నం జిల్లా అయినా ఉద్యోగ రీత్యా దేశం నలుమూలలా, విదేశాలలోనూ తిరిగాను. ఉద్యోగ విరమణ తరవాత బరోడా (గుజరాతు) లో స్థిరపడ్డాను. ఒక అమ్మాయి, వివాహం అయి అహమ్మదాబాదులో ఉంటుంది. అబ్బాయి సివిలింజనీరు, మాతోనే ఉంటాడు. లేదా మేము అతని తోనే ఉంటాం. అవిభక్త కుటుంబం.

చదువు, ఉద్యోగం వైజ్ఞానిక పరమైనవి అయినా చిన్నప్పటి నుంచి, రచనావ్యాసంగం మీద మమకారం హెచ్చు. తెలుగు భాషమీద 'పట్టు' కోసం, ఏభయ్యో పడిలో తెలుగులో ఎం.ఏ. చేశాను. 'రచనా, చిత్రకళా ఏకాంత కళలు' అంటాడు ఒక రచయిత. కలం, కాగితం ఉంటే, నాకింకేమీ అక్కర లేదు. ప్రస్తుతం పూర్తి రామాయణం కందపద్యాల్లో రాసే పనిలో నిమగ్నమై ఉన్నాను.

# ప్రతి దినమూ ప్రేమకు రోజే...

## (గజల్)

రసరాజు



ప్రతిదినమూ ప్రేమకు రోజే! చూచే కనులుండాలి
ప్రతిసేవ ప్రేమకు పూజే! కొలిచే మనసుండాలి

మొక్కనాటి నీరును పోస్తే = ప్రేమసుమం పూస్తుంది
దిక్కులనే శృతిచేసేలా చేసే పనులుండాలి

మండుతున్న కడుపును తడిపితే - ప్రేమ దైవమవుతుంది
మానవనీయసుధను గ్రోలుతూ మ్రోగే గొంతుండాలి

ఆత్మీయత కలసి సాగితే - ప్రేమ స్నేహమవుతుంది
ఆదుకునే హస్తముద్రలో విప్పే గొడుగుండాలి

కన్నవారి కళ్ళు తుడిస్తే - ప్రేమ దీవెనవుతుంది
కరుణలేని బిడ్డలెందుకు? గతమే గురుతుండాలి

ప్రేమంటే దేహం కాదు - ప్రేమ ప్రాణమవుతుంది
వీడని అనుబంధం లోపల ఒదిగే వలపుండాలి

---

### రసరాజు

అసలు పేరు: రంగినీని సత్యనారాయణరాజు

జననం: 4-10-43 , పాశర్లపూడి

జీవిత భాగస్వామి: శ్రీమతి సూర్యనారాయణమ్మ

ముద్రిత గ్రంథాలు:

1) రసభారతి (పద్య కవితా సంపుటి)

2) వేదిక (పద్య కవితా సంపుటి)

3) రసకలశం (మూడు శతకాలు)

4) కొమ్మా-రెమ్మా (ఆంధ్రజ్యోతి కాలమ్స్)

5) విజయభారతం (పద్య కావ్యం)

6) రసరాజు గజళ్ళు

బిరుదములు: మధురకవి సాహితీ కళా భిజ్ఞ

కథలు: 150 వరకూ

కాలమ్స్: 1) ఆంధ్రజ్యోతి (1986-95)

2) శతకంలో వనిత (వనితాజ్యోతి 1992-2000)

తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారాలు:
సృజనాత్మక సాహిత్యంలో చేసిన కృషికి కీర్తి పురస్కారం 2003
వేదిక కవితాసంపుటికి ఉత్తమ పద్యకావ్య పురస్కారం
పద్యకవితా ప్రక్రియలో డా. బోయి భీమన్న పురస్కారం
ప్రభుత్వ పురస్కారం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది విశిష్ట సాహితీ పురస్కారం 2007
'గిడుగు' తెలుగుభాషా పురస్కారం అమరావతి 2017
ఇలా ఎన్నెన్నో పురస్కారాలు ....

# శుభాకాంక్షలు

## వేమూరి వేంకటేశ్వరరావు



కీ. శే. ఆచార్య కవన శర్మ గారి యోగ్యతా వచనం ఆసరాగా తీసుకుని శ్రీమతి సౌభాగ్యవతి తీగవరపు శాంతి గారు నన్ను చైతన్యం సంకల్పబలం పత్రి-కకి నెలనెలా ఏదైనా రాసి పంపమని అడిగేరు. పాత సంచికలు తిరగేసి చూసేను. పత్రిక ఆధ్యాత్మిక కోణంలో ఉన్నట్లు కనిపించింది. అయినా సరే శర్మ గారు జలపీడితశాస్త్రం (అనగా, నీటిలోని ఒత్తిడిని శక్తిగా మార్చే విధా-నాన్ని అధ్యయనం చేసే శాస్త్రం, అనగా hydraulics) మీద రాస్తూన్న వ్యాసాలు చైతన్యంలో కనబడ్డాయి. నాకూ ధైర్యం వచ్చింది. అప్పటినుండి ఇప్పటి వరకు - అప్పుడప్పుడు నాగాలు పెట్టినా - ప్రతి నెలా ఏదో ఒక అంశం మీద రాస్తూనే ఉన్నాను. అంటే ఫిబ్రవరి 2015 నుండి - ముఖ్యంగా విజ్ఞానశాస్త్రానికి సంబం-ధించిన అంశాల మీద - రాస్తున్నాను. ఇటీవల చిన్న మళుపు తిరిగి గ్రీకు పు-రాణగాథల మీద రాస్తున్నాను.

రాయడమే కాకుండా పత్రికలో ప్రచురణ పొందే అంశాలు చదువుతూ ఉంటాను. ఇంతవరకు నాకు నచ్చిన అంశాలు (1) హిమాలయా పర్వత సానువులలో ఉన్న యాత్రా స్థలాల సందర్శనం విశేషాలు, (2) సంస్కృతం పాఠాలు, (3) ఎలక్ట్రాన్ రాసే సామాజిక విశేషాలు ముఖ్యంగా చెప్పుకోవాలి. నచ్చని వాటిల్లో ముఖ్యంగా చెప్పుకోవలసినది జన్మన-క్షత్రాన్ని బట్టి చెప్పే "జాతక ఫలాలు." ఈ శీర్షిక నచ్చకపోవడానికి ముఖ్యకా-రణం ఇటువంటి "టోకు పద్ధతి" మీద చెప్పే ఫలితాల మీద నమ్మకం లేక-పోవడం. వీటి మీద నమ్మకం ఉన్నా, లేకపోయినా వీటికి entertainment విలువ ఉండడం ఉంది. కాని పత్రిక చేతికి అందేసరికి నెల అయిపోతూన్న సందర్భాలలో ఇటువంటి శీర్షికకి పెద్ద విలువ ఉండదేమో అనిపించింది. దిన పత్రికలలోనూ, వార పత్రికలలోనూ ఇటువంటి శీర్షికలు పరవాలేదు కానీ మాస పత్రికలలో అనవసరం. మరొక అంశం. పాఠకుల స్పందన edit చె-య్యకుండా యథాతథంగా (అవసర-మైతే కుదించి) ప్రచురిస్తే బాగుంటుం-దని నా అభిప్రాయం.

పత్రిక నడపడం తేలికైన పని కాదు. ఎంతో ఓర్పుతో ఈ పని చేస్తూన్న శ్రీమతి శాంతి గారిని అభినందించకుండా ఉండలేను. ఆమె వెనుక దన్నుగా నిలచిన అందరికీ నా శుభాభినందన-లు!!




శ్రీ త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి
తేది 12 అక్టోబరు 2011 సమయం సాయంత్రం గం॥ 5-30 ని॥లకు
సభాధ్యక్షులు





# శుభాకాంక్షలు

ఇంద్రగంటి వేంకట సుబ్బారావు



చైతన్య సంకల్పబలం ప్రారంభ వేడుక నుండి నేను చుసాను. శ్రీమతి శాంతిగారు పత్రికా రంగం ద్వారా సమాజానికి తన వంతు సేవ చెయ్యాలన్న ధృడసంకల్పంతో ఈ పత్రికను మొదలెట్టారు. అకుంఠిత దీక్షతో గత దశాబ్ధి నుండి నడుపుతున్నారు. ఎందరో ప్రముఖుల చేత చక్కటి వ్యాసాలు, ప్రహేళికలు, ఆధ్యాత్మిక విషయాలు, కథలు, వైద్యరంగానికి చెందిన విషయాలు, విజ్ఞాన విషయాలు ప్రతి నెలా పాఠకులకు అందించడం ప్రశంసనీయము.

ఇక్కడ ఒక విషయం చెప్పాలి ... "ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీ వుంటుందని" నానుడి. ఇక్కడ శ్రీమతి శాంతిగారి కృషి వెనుక విజయం వెనుక వారి శ్రీవారు శ్రీ ప్రసాదరావుగారి పాత్ర శ్లాఘనీయము.

నేను రాసిన "ప్రేమంటే ఇంతే" నవల ఈ పత్రిక ద్వారా ధారావాహికంగా మీకు అందించినదుకు చాలా ఆనందంగా వుంది. అందుకు వారికి నా ధన్యవాదములు.

"చైతన్య సంకల్పబలం" దినదిన ప్రవర్ధమానంగా ఎదిగి మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. శ్రీమతి శాంతిగారికి, శ్రీ ప్రసాదరావుగారికి మరియు ఈ పత్రికతో ముడిపడిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు, శుభాకాంక్షలు. దసరా సంచిక సర్వాంగ సుందరంగా తయారయి అందరిని అలరిస్తుందని ఆశిస్తున్నాను.

శుభాకాంక్షలు.

ఇంద్రగంటి వేంకట సుబ్బారావు

విశాఖపట్నం







# దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు

ఆచార్య మత్స్యరాజ హరగోపాల్ & శ్రీమతి మత్స్యరాజ విజయ లక్ష్మీ





౨౦౨౧ విజయదశమి సందర్భంగా చైతన్యం సంకల్ప బలం దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న విషయము ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది.సుమారు సంవత్సరకాలం నుండి మాకు రచయితలుగా ,పాఠకులుగా పత్రిక తో ,సంపాదక మండలి వారితో అవినాభావ సంబంధం ఏర్పడటం ఆనందదాయకం. ఇటీవల వీడియో పత్రిక గ కూడా వెలుబడటం,,ఛాంపియన్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ మరియు ఆసియన్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించటం చాలా గొప్ప విషయము. ఇటీవల కాలంలో తెలుగులో వ్రాయడం, చదవడం తగ్గిపోయింది. ముఖ్యంగా నేటి యువతరం మాతృ భాషకు దూరమైనారు..ఈ డిజిటల్ మరియు వీడియో మ్యాగజైన్ ద్వారా ఆ లోటు కొంతవరకైనా మన పత్రిక తీరుస్తున్నదనుటలో సందేహం లేదు.తెలుగు పత్రికలూ నిలద్రొక్కుకొని పది సంవత్సరాలపాటు కొనసాగడం నేడు సామాన్యమైన విషయం కాదు ..

వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులు, వివిధ అంశాలపైనా గల రచనలు మన పత్రికలలో ఉంటున్నవి..మన దేశ స్వాతంత్య అమృతోత్సవాల సంవత్సరంలో అందుకు సంబంధించిన అనేక విషయాలు సెప్టెంబర్ నుండి జనవరి వరకు వేద్దామని సంపాదక మండలి నిర్ణయించడం,,పత్రిక దశాబ్ది సందర్భంగా ఇప్పుడు ప్రత్యేకంగా విజయోత్సవాలు జరుపుకోవడం , అందులో మేము భాగస్వాములం కావడం మా కెంతో గర్వ కారణం.ఈ సందర్భంలో ఒక్క విష్యం తెలపాలి. ఎప్పుడు ఆంగ్లంలో వ్రాసే మేము స్వయంగా మా మాతృభాష తెలుగు లో టైపు చేయడానికి ,అమెరికా నుండి. సంపాదకులు మాకు సలహాలు ఇవ్వడం మాకెంతో ఉత్సవాహాన్ని ఇచ్చింది . అంతే కాదు మాతృ భాషలో ఇకనుండి స్వయంగా టైపు చెయ్యగలమనే ధైర్యం వచ్చింది.

ప్రతినెలా ఆయా సందర్భంలో విశేషాలతో ముఖచిత్రం (ఉదాహరణకు సెప్టెంబర్ సంచిక వినాయక చవితి)మరియు ఆయా సందర్భంలో ముఖ్య విశేషాలు ,అద్భుతమైన ఆకట్టుకునే సంపాదకీయం తో మనల్ని చదివేందుకు ప్రోత్రిస్తుంది. వీటితో పాటు వైవిధ్యభరితమైన వ్యాసాలతో ప్రతినెలా ,సరికొత్త రూపాన్ని సంతరించుకోవటం తో పాటు రచయితలచే విడియోద్వారా వాటిని వినిపించడం మన పత్రికకె హైలైట్.స్వతంత్ర భారతంలో మహిళా సాధికారత శ్రీమతి మత్స్యరాజ విజయ లక్ష్మి వ్రాసినారు, వైద్య రంగ నిపుణులు వివిధ వైద్య విషయాలపైనా వ్రాసిన వ్యాసాలు ,మనకు ఎంతో ఉపయోగపడుతున్నవి.స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి చిల్కమర్తి వారు , ధారావాహికంగా వస్తున్న

సప్తమోక్షనాగరాలు ,గ్రీసుదేశపు పురాణం గాథలు ,పూరి జగన్నాథ స్వామి వారి వైభవం ,కంద పద్యాలలో సుందరకాండ , నవ విధ భక్తులు, తెలుగు సామెతలు ,పజిల్స్ ఇలా అనేక విష్యాలపైనా వ్యాసాలు మనకు హ్లాదాన్ని కల్గిస్తాయి .ఒక మాటలో చెప్పాలంటే వివిధ రకాల చదువరులకు సంతృప్తి కలిగించే వ్యాసాలు మన పత్రికలో కనిపిస్తున్నాయి.

ఇటీవల సంచికలలో మేము వ్రాసిన సనాతన ధర్మంలో మహిళా,, మహాభారతంలో దాన వీర శూరా కర్ణుని పాత్ర చిత్రీకరణ,ప్లవ నామ సంవత్సర ఉగాది కి ఆహ్వానం, జాలియన్వాలా బాగ్ ,అమ్మ భాష వ్యాసాలు మన పత్రికలో ప్రచురింప బడినవి.

మన పండుగల విషయంలోనూ మన పత్రిక సంపాదకులు ఆయా సందర్భాలలో మనకు తెలియ పరుస్తున్నారు, జులై సంచికలో మన బోనాలు గురించి , కారణం జన్మడైన మన తెలుగు బిడ్డ శ్రీ బాల మురళి కృష్ణ గారి జీవిత విశేషాలు, మా ఊరి బడి లాటి వైవిధ్య భరితమైన కథనాలతోపాటు, సప్త మోక్ష నగరాలు "అయోధ్య ,మధుర మాయ ,కాశీ కాంచి అవంతిక , పూరి ద్వారవతి చైవ ,సప్తయిత మోక్ష దాయక", విశేషాలు , యోగ ద్వారా మధుమేహము (diabetics )నియంత్రణ ,అమ్మ భాష మొదలైన వివరణాత్మక వ్యాసాలు ఉన్నాయి.

మేము వృత్తి రీత్యా ౧౯౮౦-నుండి రెండు దశాబ్దాలపాటు ఆఫ్రికా, ఆసియ, ఆస్ట్రలాసియా, అమెరికా ఖండాల్లో ఉండడం జరిగింది."" ఏ దేశమేగినా, ఎందుకాలిడినా ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన ,పొగడరా నీ తల్లి భూమి భారతిని , నిలపర నీ జాతి నిండు గౌరవము (శ్రీ రాయప్రోలు సుబ్బారావు)-అన్న విధానంగా ,మనము మన దేశాన్ని వదిలి ఎక్కడ ఉన్న , మన మూలాలు,మన భాష సంస్కృతులను మరువరాదు. తల్లి భాషను,, తల్లి ,తండ్రులపట్ల విధేయత ,స్వదేశముపట్ల గౌరవ అభిమానాలు కలిగి ఉండాలి.విదేశాలలో స్థిరపడిన మన భారతీయులు , ముఖ్యన్గా తెలుగువారి పిల్లలకు ఇది ఎంతో అవసరం.నేడు మన తెలుగు రాష్టాలలో సంస్కృతాంధ్ర భాషల పట్ల ,తెలుగు సంస్కృతీ సాహిత్యం పట్ల మనం మన ప్రభుత్వాలు శ్రద్ధ చూపక పోవడం చూస్తూనే ఉన్నాము. ఇది ఎంతో బాధాకరమైన, విచారకరమైన విషయం. నేటి మన యువత తెలుగు చదవటం, వ్రాయటం పట్ల చూపే అశ్రద్ధ విషయంలో మనం జాగరూకులం కాక పోతే మన మాతృ భాషకు ఎనలేని నష్టం వాటిల్లుతుందని మన భాషావేత్తలు,పండితులు హెచ్చరిస్తున్నారు.ఈ లాంటి సమయంలో చైతన్యం సంకల్ప బలం లాంటి పత్రికలూ అంధకారంలో చిరుదివ్వెను వెలిగించడం, అమెరికా లాంటి కొన్ని దేశాల్లో మన ప్రవాస భారతీయులులైన తెలుగువారు మనబడి, తెలుగు సంఘాల ద్వారా యువతలో చైతన్యం తీసుకురావడం చాలా గొప్ప విషయం.

కొన్ని సూచనలు : మన పత్రికలో చిన్న పిల్లలకు ఉపయోగపడే చిట్టి పొట్టి పద్యాలూ,,కథలు కొన్ని మన రామాయణ,భారత, భాగవతం,పంచతంత్ర కథలూ మొదలైన వాటినుండి గ్రహించి కార్టూన్ల రూపంలో,బొమ్మల రూపంలో తెలియపరచ వచ్చు. ముఖంగా ప్రవాస తెలుగు యువతకు తెలియపరచ వచ్చు. ఆ విధంగా చిన్న పిల్లలకు కొన్ని పేజీలు కేటాయించవచ్చు.వీలైతే ,పాఠకుల అభిప్రాయాలకొరకు ఒకటి ,రెండు పేజీలు కేటాయించవచ్చు.అలాగే మన దేశంలోని యాత్ర స్థల విశేషాలను ట్రావెలాగ్ రూపంలో వ్యాసాలు ఉండవచ్చు. స్వామి వివేకానందుల వారు ఉద్బోధించినట్లుగా " ఉత్తిష్ఠ జాగ్రత్త ప్రాప్యవరాం నీవొదితా ""

లెమ్ము మేల్కొమ్ము ,గమ్యము చేరు వరకు విశ్రమించకుము అనే సిద్ధాంతం మన పత్రికా సంపాదకులు నిజం చేసినారు. వారిని ఈ శుభ సందర్భంలో అభినందిస్తూ , మాకు భాగస్వామ్యాన్ని కల్పించినందుకు కృతజ్ఞతాపూర్వక నమస్సుమాంజలులు అర్పిస్తున్నాము. చైతన్యం సంకల్పబలం మనందరి పత్రికా .కాపాడుకుందాం. రాబోయే మరెన్నో వసంతాల పాటు మన పత్రికా నిర్విఘ్నన్గా పత్రికా రంగంలో ముందుకు సాగాలని మనస్ఫహూర్తిగా కోరుకుంటూన్నాము. జై హింద్ వన్దే మాతరం.

# నా చైతన్య ప్రస్థానం

డా. పోడూరి శ్రీనివాసరావు



ఆశ్వీయుజ శుద్ధ దశమి మనకందరకూ విశేషమైన పండుగ... విజయదశమిగా పిలవబడే ఈ పండుగను హిందువులందరూ ... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకుంటారు. దీన్నే వాడుక భాషలో దసరా అంటాము. అంగరంగ వైభవంగా నవరాత్రుల పూజలు జరిపి... నైవేద్యాలు అర్పించి అమ్మవారిని అర్చించి తరిస్తాం మనమంతా.

ఇలా నవరాత్రులు పూజలు జరుపుకుని అమ్మవారిని సేవించుకుని తరించటమే కాదు ... దసరా పండుగకు మరో ప్రత్యేకత వుంది. సాహితీవేత్తలకు అభిమాన పాత్రమై ఎందరో లబ్ధ ప్రతిష్ఠులైన రచయితల స్ఫూర్తిదాయకమైన రచనలతో అశేష పాఠకులను అలరిస్తున్న ... అనేక దేశాలలో లక్షలమంది తెలుగు ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న మన పత్రిక... 'చైతన్యం సంకల్పబలం' పత్రిక 10 సంవత్సరాల క్రితం ... ఇదే విజయదశమికి పురుడుపోసుకుంది.

పదిసంవత్సరాల క్రితం పురుడు పోసుకుని ఈ లోకంలోకి అడుగుపెట్టిన మన చైతన్యం సంకల్పబలం ఈ విజయదశమికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదకొండో వసంతంలోకి అడుగిడబోతోందన్నమాట.

ఎంతోమంది.. శ్రీ భువనచంద్ర, శ్రీ కొత్త రామానందం, శ్రీ ఎలక్ట్రాన్ శ్రీ వేదుల సుబ్రహ్మణ్యం డా. పోచనపెద్ది వెంకటమురళీ కృష్ణ శ్రీ పాలేపు బుచ్చిరాజు శ్రీ వేమూరి వేంకటేశ్వరరావు శ్రీమతి మత్స్యరాజ విజయలక్ష్మి, శ్రీ ఇంద్రగంటి వేంకటసుబ్బారావు, శ్రీ పోడూరి శ్రీనివాసరావు శ్రీమతి ఆదూరి హైమవతి శ్రీ చిలకమర్తి దుర్గాప్రసాదరావు శ్రీ నందుల ప్రభాకరశాస్త్రి శ్రీమతి చాగంటి కృష్ణకుమారి శ్రీ తుమ్మూరి రాంమోహనరావు శ్రీమతి భారతీశర్మ, ఇలా ఒకరేమిటి.. ఎందరో.. ఇంకెందరో... మన 'చైతన్యం సంకల్పబలం' పత్రికలో ఇతోధికంగా సాహితీ

సేద్యం చేసినవాళ్ళే. వీళ్ళలో ఒక్కొక్కరిది ఒక్కో శైలి ... ఒక్కొక్క-రు ఒక్కో ప్రక్రియలో నిష్ణాతులు. అలాగని మిగతావారి విధానాల రచనలు వారి అంశం కాదనడా-నికి వీల్లేదు. అందరూ సకల కళా ప్రవీణులే .. శ్రీ కవనశర్మ గారూ, శ్రీ వివిఎస్ శర్మ గారూ కూడా...

పత్రిక ప్రారంభించినప్పటినుం-చీ గత పదేళ్లుగా అత్యున్నత ఉత్తమశ్రేణి రచనలతో... ఒకప్పు-టి ప్రసిద్ధ మాసపత్రిక .. 'భారతి' లా సాహితీలోకంలో మహారాణీ-లా సింహాసనం అధిష్టించింది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ కూడా... ఏమాత్రం వాశి.. రాశి తగ్గకుండా ... పాఠకుల అభిరుచి మేరకు.. క్రమం తప్పకుండా వారినలరిస్తోందంటే కారణం - ఉత్తమ స్థాయి రచనలందిస్తున్న లబ్ధ ప్రతిష్టులైన రచయితలు, అటువంటివారిని గుర్తెరిగి వారిని కనుగొని వాళ్ళచేత రచనలు చే-యిస్తున్న పత్రిక సంపాదకురాలు సోదరి శ్రీమతి శాంతి.

మన పత్రికకు రెగ్యులర్ గా రచనలు అందిస్తున్నవారిలో శ్రీ భువనచంద్ర గారి గురించి తెలియని సాహితీమూర్తి ఉండరు. వారు ప్రసిద్ధ సినీ గేయ రచయితా అయినా... మన పత్రి-కలో మాత్రం ఆధ్యాత్మిక పంథాను ఎన్నుకున్నారు. వారి కలం నుంచి జాలు వారుతున్న ఆ ఆధ్యాత్మిక సుధలు పాఠకులను ఎంత అల-రిస్తున్నాయో వేరేగా తెలియజె-ప్పక్కరలేదు. అలాగే పోచనపెద్ది వేంకటమురళీకృష్ణ గారు, శ్రీ కొత్త రామానందం గారు కూడా ఆధ్యా-త్మిక సౌరభాలనే మన పాఠకుల-కు పంచుతున్నారు.

అష్టాదశ పురాణాలే కాదు, శివ తత్వమే కాదు, ద్వాదశ జ్యోతిర్లిం-గాల దర్శనమే కాదు పూరి జగ-న్నాథుని వైభవమే కాదు.. మనకు ఇంట్లోనుంచే ఆ పుణ్యక్షేత్రాల దర్శనభాగ్యం కలుగజేస్తున్నా-రు. శ్రీ వేమూరి వేంకటేశ్వరరావు గారు సైన్స్ కు సంబంధించిన వ్యాసాల ద్వారా పాఠకులకు విజ్ఞాన సంపదను అందజేశారు. శ్రీ వేదుల సుబ్రహ్మణ్యం గారు శ్రీ చిలకమర్తి దుర్గాప్రసాదరావు గారు తమ తమ పద్య రత్నాల ద్వారా పాఠకులకు పద్య రచన-లోని మాధుర్యాన్ని తెలియజేస్తు-న్నారు. శ్రీ ఎలక్ట్రాన్ గారు శ్రీమతి ఆదూరి హైమవతి గార్లు సమాజ సమస్యలను దృష్టిలో పెట్టుకుని చక్కటి నీతికథలతో మన పాఠ-కులను అలరించారు... ఇప్పటికీ అలరిస్తున్నారు.

డా. పోడూరి శ్రీనివాసరావు గారు ఈ పత్రికలో గత 8 సంవత్సరా-లుగా తమ రచనలనందిస్తు-న్నారు. బాలలకు మన దేశంలో జన్మించిన వీరుల, స్వాతంత్ర్య యోధుల, పురాణ పురుషుల, శాస్త్రజ్ఞుల క్రీడాకారుల జాతీయ నాయకుల ... ఇలా ఎంతోమంది మహానుభావుల జీవిత చరిత్ర-లను 'బాల చైతన్యం' శీర్షికలో అందజేశారు. సుమారు 60 కి పైగా అటువంటి మహోన్నత జీ-వితగాథలను అందించి బాలల వికాసానికి విత్తులు జల్లారు. అంతే కాకుండా కొందరు సినీ ప్రముఖుల జీవితవిశేషాలను మన పత్రికకు అందజేశారు. అంతేకాదు.. జీవన సంబంధ-మైన సామాజికపరమైన కొన్ని వ్యాసాలను, చక్కటి కవితలను తమ రచనలుగా మన చైతన్యం సంకల్పబలం పాఠకులకు కానుకగా అందించారు.

వీరందరితో పాటు... నేనూ ఏమీ తక్కువ కాదన్నట్లు ఎడిటర్ సోదరి శాంతిగారు సైతం తన 'మానస సరోవర కైలాష్ యాత్రను చక్కగా వ్యాస

పరంపర రూపంలో, వీడియో రూపంలో చైతన్యం పాఠకులకు అందించారు. మానస సరోవర్ ను దర్శించలేని ఎంతోమంది-కి ఆ దర్శన భాగ్యం కలిగించి ఆ యాత్రాఫలం అందించారు. ఏంతో కష్టతరమైన, అసాధ్య-మైన అందరికీ అలవికాని మా-నససరోవర, కైలాస పర్వత దర్శన భాగ్యాన్ని, వ్యాసరూపంలో పా-ఠకులకు అందించి, వీడియో మాధ్యమం ద్వారా చూపించి చైతన్యం మాసపత్రిక పాఠకు-లను పునీతం చేశారు. కొన్ని సంచికలలో కొన్ని నెలలపాటు సాగిన ఈ ధారావాహిక ప్రచురణ, ఎంతోమంది ఆధ్యాత్మిక ఆర్తిని తీర్చడంతో పాటు పత్రిక ఔన్న-త్యాన్ని ఎంతగానో పెంచింది.

ఎందరో ప్రసిద్ధ రచయితలను ఎంపిక చేయడమే కాకుండా ... వారినుంచి అత్యుత్తమ ఉప-యుక్తకరమైన వ్యాసపరంపరను తెప్పించుకుంటూ ... నియమం తప్పకుండా పత్రికను నిరవధి-కంగా నిరాటంకంగా, సమయా-నుసారంగా విడుదల చేస్తున్న సోదరి తీగవరపు శాంతి గారి కృషి ఎంతో శ్లాఘనీయం.

కాలానుగుణంగా వస్తున్న మా-ర్పులకనుగుణంగా ప్రింట్ మీడియమ్ నుంచి డిజిటల్ మీడియమ్ లో కూడా వెలువ-డుతున్న మన పత్రిక చైతన్యం సంకల్పబలం తన చదువరుల సంఖ్య మరింతగా పెంచుకుంది. అంతటితో ఆగిందా! మరో పెద్ద అడుగు ముందుకు వేసి తెలుగు భాషా చరిత్రలో... తెలుగు భాషా-వనంలో... పూసిన తొలిపుష్పంలా తోలి వీడియో మ్యాగజైన్ గా రూపు దిద్దుకుంది. గత కొద్దీ నెలలుగా ప్రతి నెలా వీడియో మ్యాగజైన్ రూపంలో పాఠకుల ముందుకు వస్తున్నది. మన పాఠకుల అభి-మానాన్నే కాదు రెండు ప్రపంచ రికార్డులను కూడా కైవసం చేసుకుంది. అంతేకాదు... ఈ పత్రికలో నిరవధికంగా రచనలు చేస్తున్న రచయితలందరకూ ప్రపంచ రికార్డులను సాధించిపె-ట్టింది. ఇది పత్రికా ప్రచురణలోనే ఒక గొప్ప విజయం...

శ్రీ కవనశర్మగారు, శ్రీ వివిఎస్ శర్మ గారు ఇండియన్ ఇన్స్టి-ట్యూట్ ఆఫ్ సైన్స్ లో ప్రొఫెస-ర్లుగా పనిచేస్తూ, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన అనేక విషయా-లపై ... జ్ఞానాన్ని మన పాఠకులకు అందజేస్తున్నారు. శ్రీ తుమ్మూరి రాం మోహనరావు గారు మనకు తెలియని తెలంగాణా కవుల గురించి సాహితీవేత్తల గురించి విశదీకరిస్తున్నారు....ఎంతో వివరంగా. అలాగే శ్రీ నందుల ప్ర-భాకరశాస్త్రి గారు పల్లె వాతావరణం సంబంధ బాంధవ్యాల గురించి చక్కగా తెలియజేస్తున్నారు. వీ-టన్నితోపాటు ఎంతోకాలంగా మన పాఠకులనలరించిన 'మిస్ మేఘమాల' సీరియల్ గురించి ఉదహరించకపోతే ... షడ్రసోపే-తమైన విందు భోజనంలో ఏదో ఒక కొరత ఉన్నట్లే. ఎన్నో సం-వత్సరాలబాటు మన చైతన్యం పాఠకులకు ఆ సీరియల్ ఎంతో ఆసక్తిదాయకంగా ఎదురుచూ-సేలా చేసిందంటే.. అతిశయోక్తి కాదు. శ్రీమతి చాగంటి కృష్ణకు-మారి పద ప్రహేళికల్తో మెప్పిస్తు-న్నారు.

ఈవిధంగా... ప్రతి నెలా... మన చైతన్యం పత్రికకు ఎన్నో దేశాలలో-ని సాహితీప్రియులందరూ ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారన్న-ది అందరూ నమ్మాల్సిన నిజం. మనం చైతన్యం పాఠకులం కావడం మనం చేసుకున్న అదృష్టం. ఎడిటర్ శ్రీమతి శాంతి గారు ప్రస్తుత కాలమాన పరి-స్థితులకు అనుగుణంగా రగు-లుతున్న సామాజిక అంశాలను తీసుకుని చక్కటి సంపాదకీ-

యాన్ని పాఠకులకు అందజేస్తున్నారు. వారి సంపాదకీయాలు... పాఠకులలో ఎంతో పఠనాసక్తిని కలిగిస్తాయంటే... వారిలో ప్రస్తుత సామాజిక రాజకీయ అంశాల గురించి ఆలోచనలు రేగుతాయి. ఎంతో చక్కటి సంపాదకీయాలు వెలువరిస్తున్న సోదరి శాంతిగారు అభినందనీయులే.

పత్రికను నిరాటంకంగా నిరవధికంగా ప్రచురించడం అన్నది సామాన్యమైన విషయం కాదు. పత్రిక ప్రచురణ అన్నది కత్తి మీద సాములా నడుస్తున్న ఈ రోజుల్లో పత్రికా ప్రచురణ నిర్వహణ అన్నది కొనసాగించడం సామాన్యమైన విషయం కాదు. అలాంటిది... గత పది సంవత్సరాలుగా సాహితీ తపస్సు చేస్తూ, నిరవధికంగా చేస్తున్న ఈ యజ్ఞ నిర్వహణలో ఎన్ని ఆటంకాలు ఎదురుదెబ్బలు తగులుతున్నా, తట్టుకుని ధైర్యంగా ముందుకు అడుగువేసి పత్రికను పఠనాసక్తి గల మ్యాగజైన్ గా వెలువరిస్తున్న శ్రీమతి శాంతిగారి గుండె ధైర్యానికి జోహార్లు.

అదేకాదు.... పాఠకులను పెంచుకోవడం, పరిస్థితులను (కోవిడ్ కానీండి, రాష్ట్ర విభజన కానీండి, మరేదైనా కానీండి) తనకు అనుకూలంగా మలుచుకోవడం సోదరి శాంతిగారికి వెన్నతో పెట్టిన విద్య. అంతటితో ఆగారా ... సాంకేతికతను అందిపుచ్చుకుంటూ తెలుగులో తొలి వీడియో పత్రికగా రూపొందించిన మన చైతన్యం పత్రిక ప్రచురణ నిజంగా మనోహరమైన మహత్తరమైన సందర్భమే కదా! ఇది అనితరసాధ్యం. ఇలాంటి అసాధ్యాలను సుసాధ్యం జేసిన ధన్యజీవి సోదరి శాంతి.

ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రచురణా యజ్ఞంలో గత 8 సంవత్సరాలుగా పాలు పంచుకుంటున్నందుకు నా జన్మ చరితార్థమయింది. అటువంటి మహద్భాగ్యం నాకు అందజేసినందుకు శ్రీమతి శాంతిగారికి జీవితాంతం కృతజ్ఞుడిని.

రంగురంగు సింగారాలతో విరిసీ విరియని లేతవయసులో, అందాలను సంతరించుకునే కన్నెపిల్లలా ... బాల్యావస్థ నుంచి యవ్వ- నవతిగా రూపు దిద్దుకునే తరుణంలో వస్తున్నా మార్పుల్లా... కొత్త కొత్త అందాలను సంతరించుకుంటున్న పదేళ్ల బాలిక మన చైతన్యబాలను ఎలా జాగ్రత్తగా కాపాడుకోవాలో ...తన ముద్దు ముచ్చటలతో ... అలాంటి జాగరూకలతో.. తన కలలపంట ... మానసపు(ప)త్రిక 'చైతన్యం'ను పెంచుకొస్తున్న సోదరి శ్రీమతి శాంతిగారికి త్రికరణ శుద్ధిగా అభివాదములందజేస్తున్నా.

నిజానికి ఇలా రాసుకుంటూ పోతే ...ఎన్ని ఆలోచనలు? ఎన్ని మధురభావాలు? ఎన్ని సంగతులు? ఎన్ని విశేషాలు? ఎన్ని పేజీలయినా వ్రాసుకుంటూ పోవచ్చు. అలుపెరుగని సాహితీ జీవనయాత్ర... మన సోదరి శ్రీమతి శాంతిగారిది... మన రచయిత(త్రు) లది ... ఈ యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిద్దాం. మనవంతు సహకారాన్ని అందిద్దాం. పదేళ్ల చైతన్య బాలిక మరింత అందచందాలను పుణికిపుచ్చుకుని, ఎంతో ఆకర్షణీయంగా తయారవుతూ.. మనలనందరినీ అలరిస్తూ... ఆనందింపజేస్తూ... ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశిద్దాం... ఆశీర్వదిద్దాం.

ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మన చైతన్యబాలకు దీవెనలందిస్తూ.. ఆకాంక్షిస్తూ... ఆశీస్సులు అందజేస్తూ... ప్రస్తుతానికి శెలవ్ ...

మీ

డా. పోడూరి శ్రీనివాసరావు

# చైతన్యం సంకల్పబలం దశమోత్సవం

ఆదూరి హైమవతి



చైతన్యం సంక్పలబలం తో ఎలా అనుబంధమైందో కానీ, అది విడదీయలేని బంధమైంది. సుమారుగా నాకు గుర్తున్నంతవరకూ 2015 లో అనుకుంటాను, చైతన్యబలం సంపాదకురాలు శ్రీమతి శాంతిగారు ఒకరోజున ఫోన్ చేశారు. నేను వ్రాసిన కథ ఎక్కడో చదివాననీ, పిల్లలకు నీతి దాయకంగా ఉందనీ చెప్పారు. వాటిని శ్రవణ రూపంగా తేవాలని ఉందని చెప్పారు. వారు మైల్ తెలుపగా కొన్నికథలు పంపాను. చైతన్య బలం పత్రికలో వ్రాయడం మొదలైంది. మానవతా విలువలను తెలిపే పిల్లల నీతికథలు వ్రాస్తూ, నవీన నవవిధ భక్తులనే-పేరుతో ఈకాలం పిల్లలకునవవిధ భక్తిమార్గాలను ఎలా సులువుగా చెప్పవచ్చో వాటి విలువలు ఏంటో తెలిపేవిధంగా 9 కథలను రూపొందించగా అవి 9 నెలలుగా సంకల్పంలో వెలువడ్డాయి. శాంతిగారి సంకల్ప బలం చాలా తీవ్రమైంది. కుటుంబ సభ్యులందరి సహాయ సహకారాలతో ఈ సంచికను యుట్యూబ్ సంచికగా, నేత్రా,శ్రవణానందంగా తీసుకురావడం విశేషం. ఇంతింతై వటుడింతై అన్నట్లు పెరుగుతూ జనాదరణ పొందుతూ ఈ చిన్నారి సంచిక కీర్తి కిరీటాలు ఎగరేస్తూ పైపైకి పెరగాలని మనసారా కోరుకుంటున్నాను.

# అభినందన మందార మాల

చిలకమర్తి దుర్గాప్రసాదరావు

**ఉదయంతు శతాదిత్యా: ఉదయంత్విందవ: శతం**
**న వినా కవి వాక్యేన నశ్యత్యాభ్యంతర□ తమ:**



అన్నారు మన పెద్దలు .

వందల కొలది సూర్యులు ఉదయించినా , వందల కొలదీ చంద్రులు ఉదయించినా మనిషి మన స్సులో దాగిన అజ్ఞానం అనే చీకటి తొలగదు, అది కవి మాటలవల్ల మాత్రమే తొలగి పోతుంది. వేరొక మార్గం లేదు. మనం ఎంతో మంది మాటలు ఎన్నెన్నో వింటాం కొంత సేపటికో, కొన్ని రోజులకో మరిచి పోతాం . కాని కవుల , రచయితల మాటలు మనకు మరుపు రావు, అవి మనల్ని ఆలోచింప చేస్తాయి. ఎందుకంటే వారు వాటిని రసరాగ రంజితం చేస్తారు. అందుకే

**A drop of Ink makes a hundred million think**

అన్నారు పెద్దలు. ముఖ్యంగా కవుల కలాల నుండి, కమ్మని గళాల నుండి జాలువారే సాహిత్య, సంగీతాలు శాశ్వతంగా నిలిచిపోతాయి . ఇక సమాజం విషయానికొస్తే సమాజం అంటే భాష , సంస్కృతి , కొంత మంది వ్యక్తుల సముహం . సమాజ పురోగమనం ఈ మూడు అంశాలపై ఆధార పడి ఉంటుంది. ఇక భాష విషయానికొస్తే ఏభాషైనా జీవించాలంటే ఆ భాష మాట్లాడాలి. కేవలం మాట్లాడితేనే సరిపోదు ఆభాష వ్రాయగల గాలి , వ్రాస్తేనే సరిపోదు ఆ భాషలో సాహిత్యం వెలువడాలి . కేవలం సాహిత్యం వెలువడితేనే సరిపోదు ఆ సాహిత్యం జనసామాన్యానికి అందు బాటులో ఉండాలి. అప్పుడే భాష , సంస్కృతి , సమాజం ఈ మూడు బ్రతికి బట్ట కడతాయి . నేడు ఈ మూడిటి అభివృద్ధికోసం పత్రికలు ఎంతో కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా మాస పత్రికలు చెప్పుకోవాలి. రానురాను ఎందుకో ఈ మాసపత్రికలు చాల వరకు మూస పత్రికలుగా మారిపోతున్నాయి . ఇలా మూస పత్రికలని ఎందు కం-

టున్నానంటే ఒకే మూసలో ఒక సెక్సు కథ , ఒక నేరపరిశోధన కథ , ఒక హాస్యకథ , ఒక నీతికథ ఇలా మూసలో పోసినట్లుగా కథలు వచ్చేవి. వీటిలో ఎక్కువగా కథల వల్ల సమాజానికి మేలు కన్నా కీడే ఎక్కువ. పత్రికలు సమాజాన్ని మేలు కొలిపే విధంగా ఉండాలి . నెపోలియన్ అనే వాడు నేను 100 తుపాకులకు భయపడను కాని ఒక పత్రికకు భయపడతానని. పత్రికకు అంత విలువుంది . ఈ మధ్యకాలంలో పత్రికలూ ఏదో ఒక పార్టీని వ్యవస్థను వెనకేసుకు, రావడం సాహిత్యపు విలువలు తగ్గి సాహిత్య పత్రికలూ రాజ కీయ పత్రికలుగా మారిపోతున్నాయి. పత్రికలూ రాజకీయ విషయాలు ప్రస్తావించడం తప్పులేదు. రాజ కీయాలే ప్రధానమైన అంశం కాకూడదు, ఏ పార్టీకి అమ్ముడు పోకూడదు . పత్రిక అందరు చదివేలా ఉండాలి గాని ఎదో కొందరు మాత్రమే చదివేదిగా ఉండ కూడదు. ఇటువంటి తరుణంలో ఇంట్లో ఆబాలగోపాలం చదవడానికి అనువైన ఒక పత్రిక కోసం తపించే వారి అవసరాలు తీర్చడానికా అన్నట్లు ఎడారిలో ఒయాసిస్సులా ఈ చైతన్యం – సంకల్పబలం అనే పత్రిక ప్రారంభం అయింది. పా ఠకుల సాహితీ పిపాస తీరడం మొదలైంది . వాస్తవానికి నాకు ఈ పత్రికతో ముందునుంచి పరిచయం లేదు. మా గురువుగారి కుమారులు ప్రొఫెసర్ . వేదుల సుబ్రహ్మణ్యం గారిద్వారా ఈ పత్రికా వ్యవస్థాపక సంపాదకురాలు సోదరి శాంతి గారితో పరిచయం ఏర్పడింది. వీరు బహుముఖ ప్రజ్ఞా పాటవాలు గల మహిళామణి. ఈ పత్రిక సర్వతో ముఖాభి వృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తున్నవారు . వారి దీక్ష, పట్టుదల నాకు నచ్చాయి వీరికి పత్రికా సంపాదకత్వం పైనే ఆసక్తి గాని ధనసంపాదనపై వీసం కూడా ఆశ లేదు. పాఠకుల ఆదరాభిమానాలు తప్ప దేన్నీ ఆశించని వ్యక్తిత్వం వారిది . వారు నన్ను పత్రికకు ఏవైనా వ్రాయ మని అడిగినప్పుడు సంస్కృత పాఠాలు వ్రాయడానికి అంగీకరించాను. ఎందరో ఎన్నో రంగాల్లో ఆరితేరిన మహామహులు ఈ పత్రికకు వ్యాస రచయితలుగా ఉన్నారు. వారిసరసన నాకు కూడ చోటు లభిస్తుందన్న చిన్న దురాశ కాక పోయినా పేరాశ నేను పాఠాలు వ్రాయ డానికి ప్రేరణ . ఇక నేను వ్రాసిన పాఠాలు ఎలా ఉన్నాయో ఎంత మందికి ఉపయోగ పడ్డాయో అనే విషయం పక్కన పెడితే తోటి రచయిత లందరు ఎన్నో విలువైన వ్యాసాలు అందించడమే కాకుండా ఈ పత్రికను దృశ్య, శ్రవణ , పఠన యోగ్యమైన పత్రికగా తీర్చిదిద్దడంలో తమవంతు కృషి చేశారు. ఈ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ శ్రమిస్తున్న సోదరి

శ్రీమతి శాంతి గారికి అభినందనలు. ఆమె సంపాదకురాలి హోదాలో కాకుండా అందరితో మమైక్యంగా కలసి శ్రమించారు. ఈ పత్రిక ఇంత ప్రగతి సాధించడానికి ప్రధాన కారణం వారి కృషి . వారితో మాట్లాడటం అంటే ఇంట్లో ఉన్న ఒక అక్క తోనో చెల్లి తోనో మాట్లాడుతున్న అనుభూతి నాకు కలిగేది . ఈ పత్రిక ఎంతో ప్రగతి సాధించింది. ఇంకా శరవేగంతో ప్రగతి పథంలో ముందుకు సాగుతూ సమాజిక వికాసానికి బంగారు బాటలు వేస్తుందని ఆశిస్తున్నాను. ఈ యజ్ఞంలో భాగం పంచుకునే అవకాశం నాకు కల్గించి నందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాను.







విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చైతన్యం సంకల్పబలం ఆవిష్కరణ దృశ్యాలు













# శుభాకాంక్షలు

## నందుల ప్రభాకర శాస్త్రి



1973 సం॥ లో బెసెంట్ థియోలాజికల్ కాలేజీ లో డిగ్రీ పూర్తిచేసిన తరువాత ఋషి వ్యాలీ స్కూల్ లో నా ఉద్యోగ పర్వం ప్రారంభించి అక్కడినుండి ఒయాసిస్ స్కూల్(హైదరాబాద్)లోనూ, మహారాష్ట్ర పబ్లిక్ స్కూల్(లాతూర్) లోనూ పని చేసి గిద్దలూరు లో అర్చన(Meditation) స్కూల్ ప్రారంభించి, కొనసాగలేక, మహానందీశ్వర రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించి, కొద్దికాలానికే బయటికి వచ్చి సృజనా స్కూల్( నెల్లూరు) లో ప్రారంభించి, అననుకూల పరిస్థితులకు నిలువలేక తిరిగి గిద్దలూరు లో అర్చన స్కూల్ ప్రారంభించి, ఓ ఇరవై సంవత్సరాలు నడిపి ఆతరువాత పాఠశాల ను ఉపాధ్యాయులకు ఇచ్చివేసి , కొంతకాలం RGM College of Engineering and Technologyలో Soft skills trainer గా పనిచేసి, ఆ తరువాత అర్చనా స్కూల్ ఆఫ్ లైఫ్ స్కిల్స్ ప్రారంభించి అనేక పాఠశాలలు తిరుగుతూ టీచర్స్ కు ట్రైనింగ్ ఇస్తూ, పేరెంట్స్ కు creative parenting మీద అవగాహన కల్పిస్తూ, విద్యార్థులకు Life Skills పాఠాలు చెపుతూ, నా మనుమలు, మనుమరాడ్రతో ఆడుకుంటూ, పాడుకుంటూ, రచనలు చేసుకుంటూ దాదాపు ఆరేడు పుస్తకాలు పబ్లిష్ చేసి, చివరిగా ' గురువు కాని గురువుతో నా ప్రయాణం' అన్న నా జీవనయానం జిడ్డు కృష్ణమూర్తి బోధనల వెలుగులో ఎలా సాగిందో 600 పేజీల పుస్తకం ప్రచురించాను. ప్రస్తుతం బయటా , లోపలా ఖాళీలతో నింపుకొని నిండుగా జీవిస్తూ, అడిగిన వారికి లేదనకుండా మా ఆవిడ కడుపునిండా భోజనం పెడితే, నేను మనసునిండా మంచిమాటలు చెప్పి పంపడం చేస్తూ వున్నాము. పుస్తకాలు కావలసినవారు, లేదా నాతో మాట్లాడాలి అన్నవారు నా నెంబర్ 8639939827 కు ఫోన్ చేసి మీ మనసును నాతో పంచుకోవచ్చు. 'చైతన్యం సంకల్పబలం' ఓ అద్భుత అంతర్జాతీయ అంతర్జాల పత్రిక. గత దశాబ్ద కాలంగా క్రమం తప్పకుండా సమయానికి వచ్చి తలుపు తడుతుంది.అనేక విషయాలలో అవగాహన కల్పిస్తుంది. గొప్ప రచయితలను, రచయిత్రులను ఏరి, కోరి కూర్చిన పూల మాల ఈ పదకొండేళ్ల అంతర్జాల బాల.శాంతి గారికి అభినందనలు, ధన్యవాదాలు.ఈ పత్రికకు నన్ను పరిచయం చేసిన కీర్తి శేషువు కవన శర్మ గారికి శాతం సహస్రాధిక వందనాలు. పరిచయం క్రమం కూడా నాటకీయంగా జరిగిపోయిన విధానం ఈ విధంగా ఉంది. రచయితలు, సంపాదకులు, పాఠకులు పదికాలాలపాటు ఆరోగ్యంగా, ఆనందంగా వుండి, గొప్ప సంకల్పబలంతో,అనంత చైతన్యం తో వర్ధిల్లుతూ మా పత్రికను ఆదరిస్తూ వుండాలని ఆశిస్తూ ....

మీ ప్రభాకర శాస్త్రి,

(రచయిత - మా ఊరి నందుల ఆత్మీయ కథ)

# పది వసంతాల సంబరాలు

**చాగంటి కృష్ణకుమారి**

అందరికీ వందనాలు. నాపేరు చాగంటి కృష్ణకుమారి

చైతన్యం సంకల్పబలం పత్రిక పది వసంతాల సంబరాలను జరుపుకొంటున్నందుకు చాలాసంతోషంగావుంది. ఒక సైన్స్ రచయొత్రి గా ఈ పత్రికతో నాకు పది సంవత్సరాల అనుబంధం వుంది. మరీ ముఖ్యంగా రెండు సంవత్సరాల పై చిలికు నుండి నా విరచిత వైజ్ఞానిక పద బంధ కేళి ని "గడి- నుడి శీర్షిక గా క్రమంతప్పకుండా ప్రతీ నెలా నిర్వహిస్తున్నది. ఏప్రియల్ మాసంలో దృశ్య మాధ్యమంద్వారా కూడా పత్రికను వెలువరించిన సందర్భంలో మీ గడి నుడి శీర్శికను ఎలాచేర్చాలండీ అని సంపాదకురాలు శాంతిగారు అడిగారు , నేను క్రాస్ వర్డ్ పజిల్స్ కథాకమామీషు అని చేర్చవచ్చు అని చెప్పగానే శాంతిగారు ఎంతగానో ఆనందిస్తూ వీడియొ తీసి పంపమన్నారు.పత్రిక ను నడపాలన్న ఆమె పట్టుదల ప్రశంసనీయము



. పది వసంతాల నుండీ విజయవంతంగా పత్రికను నడుపుతున్న శాతిగారికీ , వారి కార్యవర్గ సభ్యులకీ నా హృదయపూర్వక అభి నందనలు

**Dr.Chaganty Krishna kumari, MSc,PhD. MRSC(London)**
**Former Associate professor &Head dept. of Chemistry**
**S.C Women's College, Kothagudem, Telangana**
**Cell 9885163304**
**Ckkumari1947@gmail.com**

# తీగ కదిలించిన డొంక

తుమ్మూరి రాం మోహనరావు



జీవితంలో అనేక సంఘటనలు పరిశీలిస్తే కార్యకారణ సంబంధం అవగతమవుతుంది.అలాంటిదే నేను చైతన్యం సంకల్పబలం పత్రికలో ఒక వ్యాసకర్తగాచేరటం.

సార్థక నామధేయం కలిగిన మన పత్రిక 'చైతన్యం సంకల్పబలం'. చైతన్యస్ఫూర్తిదాయకమైన తీగవరపు శాంతి గారి సంకల్పబలానికి తార్కాణంగా ఆవిడ గారిసంపాదకత్వంలో వెలువడుతూ దశాబ్ది ఉత్సవాలకు చేరుకోవడం సంతోషకరం.ఈ సందర్భంగా ఈ పత్రిక నిర్వాహకులైన తీగవరపు శాంతిగారి కుటుంబ సభ్యులకు అభినందనలు మరియు పత్రికకు రాస్తున్నసహమిత్రులకు, పాఠకులకు అభినందనలు.

శ్రీమతి శాంతిగారితో పరిచయం చాలా గమ్మత్తుగా జరిగింది.అది క్లుప్తంగా వివరించి నా రచనా ప్రస్థానం గురించిచెప్తాను.

అమెరికాలోని టెక్సాస్ స్టేట్ హ్యూస్టన్ నగరంలో మా అబ్బాయి, అమ్మాయి ఇద్దరూఉంటున్నారు. అందరికీ తెలిసిన విషయమే.పిల్లల ప్రసూతి సమయాలకు తల్లి తండ్రులు అమెరికా వెళ్లటం.గతంలో అమ్మాయికి ఇద్దరుపిల్లలు పుట్టినపుడు మేమిద్దరం దంపతులం వెళ్లాము.ఆ తరువాత కూడా ఒకటి రెండుసార్లు వెళ్లటం జరిగింది. అలా డల్లాస్,న్యూజెర్సీ, హ్యూస్టన్ వెళ్లాము.వెళ్లినప్పుడల్లా ఆరునెల్లుండటం ఆనవాయితీ గనక ఆ సమయంలో అక్కడి సాహితీ మిత్రులతో పరిచయం ఏర్పడటం వారి కార్యక్రమాల్లోపాలు పంచు-

కోవడం జరుగుతూ వస్తున్నది.

నేను మొదటిసారి 2010 లో వెళ్లినప్పుడే తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్వారితో పరిచయమేర్పడింది.మొదట తోటకూర ప్రసాద్ గారి ద్వారా పరిచయంగావించబడ్డాను టాంటెక్స్ వారికి.

అక్కడ ఉన్నసమయాల్లో వారు నిర్వహించే నెలనెలా తెలుగు వెన్నెల కార్యక్రమాల్లోపాల్గొనడం జరిగింది.

ఉత్తర టెక్సాస్ లోని ప్రధాన నగరాలైన హ్యూస్టన్,ఆస్టిన్,సాన్ఆంటానియో,టెంపుల్,డల్లాస్ లలో ఉండే తెలుగు సాహిత్యాభి మానులు నెల నెలా ఎక్కడి వారక్కడ కలుసుకుంటూ ,ఆరు నెలలకోసారి ఈ పంచపట్టణాల సాహిత్య ప్రియులు ఒక చోట కలుసుకుని సంబరం చేసుకునే నియమం చేసుకున్నారు.

అలా గతంలో టెంపుల్ సిటీలో జరిగిన ఒక ఉగాది సాహిత్య సంబరంలో కూడాపాల్గొనటం జరిగింది.

ఇక ప్రస్తుతానికి వస్తే 2017 మే నెలలో కోడలు ప్రసూతికి ఉండటంతో హ్యూస్టన్చేరుకున్నాం. ఆ సమయంలో అమెరికాలో వరిష్ఠ సాహితీ భీష్ములైన వంగూరి చిట్టెన్ రాజుగారి నేతృత్వంలో నెలనెలా తెలుగు వెన్నెల స్థానిక దశాబ్ది ఉత్సవం జరుగుతుందనిబంధు వర్గానికి చెందిన దీప్తి శ్రీనివాస్ పెండ్యాల దంపతుల వల్ల తెలిసింది.

వారి సహకారంతో ఆ సభలో నా ఎలకోయిల పాట పుస్తకావిష్కరణకు నోచుకుంది.అదే సభలో డా.సబ్బని లక్ష్మీనారాయణ,యం. ఎస్.గోపాలకృష్ణ గారలుఅతిథులుగా ఉన్నారు. వారితో పాటు నేను నా పుస్తకం గురించి నాలుగు మాటలుమాట్లాడటం జరిగింది. సభానంతరం శ్రీమతి తీగవరపు శాంతిగారు ఎంతో ఉత్సాహంగాపలుకరించి వారి పత్రిక వివరాలు తెలియ పరచడం జరిగింది. అలా పాత పత్రికలు నెట్లోచూడటం ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రికపై నా అభిప్రాయంరాయడంతో పత్రికలో నా రచనా ప్రవేశం జరిగింది.

తీగవరపు శాంతి గారి కార్యోన్ముఖత ప్రశంసనీయమని చెప్పాలి.తమ పత్రికకు రాసేరచయితలను ఎప్పటి కప్పుడు ఉత్తేజపరుస్తూ,అభిప్రాయాలు తెలుసుకుంటూ ఉండటంతో అంతవరకు కేవలం గేయాలు,-వచన కవిత్వం,పద్యాలు మాత్రమే రాసే నేనుపరిచయ వ్యాసాలు రాయడం మొదలు పెట్టాను. మొదట్లో ప్రపంచ తెలుగుమహా సభలసమీక్ష, సమ్మక్క సారలమ్మ జాతర వంటివి రాసిన తరువాత నెలకో సాహిత్య ప్రముఖుని గురించిరాయడం మొదలు పెట్టడం జరిగింది.

అలా నాకు తెలిసిన వారి గురించి చిరుపరిచయాలు చేస్తూ వస్తున్నాను.ఒద్దిరాజు సోదరకవుల పరిచయంతో మొదలైన నా వ్యాస పరంపర తెలంగాణా ప్రసిద్ధ సాహితీవేత్తలైన వానమామలై వరదాచార్యులు, పల్లా దుర్గయ్య,కాళోజీ,వట్టికోట,సామల సదాశివ,వానమామలై జగన్నాథాచార్యులు,పీ. వీ.నరసింహారావు,పెండ్యాల వామన్రావుల వంటి వారితో పాటు ఆధునికులను కూడా పరిచయం చేస్తూ ఇప్పటివపరకుదాదాపు ముప్పై మంది గురించి వ్యాసాలు రాయగల్గడం కేవలం శ్రీమతి తీగవరపుశాంతిగారి ప్రేరణ వల్లనే అనటంలో సందేహం లేదు.నన్నో వచన రచయితగా రూపొందించిన వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ఇదే స్ఫూర్తితో కరోనా సమయంలో ఫేస్బుక్ లో నేను రాసిన మానేరు ముచ్చట్లకు,-

సర్సిల్క్ సరిగమలకు,ఉపాధ్యాయ పర్వానికి బహుళాదరణ లభించింది.అది నాకు తీగవరపు గారి స్ఫూర్తి ఫలం.

దేశవిదేశాల్లో సంచరిస్తూ కూడా నెలనెలా చైతన్యం సంకల్పబలం పత్రికను వాసితగ్గకుండా సర్వాంగసుందర అంతర్జాల పత్రికగా వెలువరించడంలో ఆదంపతులిరువురు ఎంత శ్రమకోరుస్తున్నారో ఊహించగలను.

ముందే చెప్పినట్లుగా వారి సంకల్పబలం గొప్పది. తెలుగు తెలిసి తెలుగు చదువలేని వారికోసం ఇటీవలనే ప్రారంభించిన దృశ్యశ్రవణ పత్రిక అదనపు భారమే.అయినా ఓపికతోపత్రికను పదివత్సరాల మైలు రాయిదాటించడం వారి పట్టుదలకు,సహన సౌశీల్యాలకునిదర్శనం.మాటతో మనసు గెలువ వచ్చు అన్న సూక్తి శ్రీమతి తీగవరపు శాంతి గారికిఅక్షరాలా వర్తిస్తుంది.

కేవలం వారి మాటల వల్లనే ఇంతమంది రచయితల సహకారం ఈ పత్రికకులభిస్తున్నదని చెప్పవచ్చు. అస్తవ్యస్తంగా ఉన్నసమాజంలో చైతన్యదీప్తులు వెలిగించాలని, విలువలతో కూడిన పత్రిక ద్వారా మార్పు తేవాలని అభిలషించే సంపాదకురాలి ఆశ నెరవేరాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.వైవిధ్య భరితమైన వ్యాసాలతో పాటు ప్రహేళికలుమొదలైన ఉల్లాసపూరిత అంశాలే కాకుండా ఉత్తేజకరమైన సంపాదకీయం, కరోనా,స్వాతంత్ర్య అమృతోత్సవం వంటి సమకాలీన అంశాలపైన ఆలోచనాత్మక, సహాయకరసలహాలతోకూడిన విషయాలను పొందు పరచడం అంటే కత్తిమీద సామే. వారి ఈనిర్విరామ కృషికి వారికి కుటుంబ సభ్యులందరూ సహకరించడం అంటే మామూలుమాట కాదు.

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, సాధక బాధకాలనెదుర్కుంటూ,అకుంఠిత దీక్ష తో , అసామాన్య దక్షతతో పత్రికను ముందుకు తీసుకు వెళుతున్న చైతన్యం సంకల్పబలంపత్రిక నిర్వాహక వర్గానికి ముఖ్యంగా సంపాదకురాలు శ్రీమతి తీగవరపు శాంతిగారికిపత్రిక దశాబ్ది ఉత్సవ సందర్భంగా శుభాభినందనలు.



# శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ తీగవరపు ప్రసాద్ శాంతి దంపతులు "చైతన్యం సంకల్ప బలం" అన్న పేరుతో పత్రిక ప్రారంభించి దిన దిన ప్రవర్ధమానంగా క్రమేపీ పత్రిక వేల సంఖ్య పెంచుతూ దేశ విదేశాలలో విస్తరింపజేశారు.

ఈ దంపతులు ఈ పత్రికాభివృద్ధికై మానసికంగా శారీరకంగా మరియు ఆర్థికంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కుంటూ ఈ పత్రికాభివృద్ధికి కృషి చేసి దశవసంతాలు పూర్తి చేసుకుని ముందడుగు వేయడం హర్షించతగ్గ విషయం .

ఈ పత్రికను ఆదరించి చదివినా లేక విన్నా వారిలో చెడు భావాలు నశించి మంచిని పెంచి ఆచరించే విధంగా అందరిలో చైతన్యం తీసుకొని రావాలన్న సంకల్ప బలంతో వీరు పత్రికకు "చైతన్యం సంకల్ప బలం " అన్న పేరు నిర్ణయించి ఉండవచ్చని నా భావన.

రోజు రోజుకు టెక్నాలజీ పరంగా మానవాళి మనుగడలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్న ఈ రోజులలో వీటికి అనుగుణంగా అప్పటికప్పుడు పత్రికలో కొత్తదనం కనిపించే విధంగా మార్పులు తీసుకువచ్చి ప్రజలలో ఐకమత్యం పెంచి అహింసా మార్గాన్ని అనుసరింపజేయడం, సత్యం, ధర్మం వంటి అనేక సామాజిక విలువలు ప్రజలలో పెంపొందింపజేసే పత్రికగా కీర్తింప బడుతోంది .

ఏ పత్రికలు అయిన అక్షర రూపంలో చదువుకోవడానికి వీలుగా , చదువుకున్న వారే విని ఆనందించే విధంగా ఉంటాయి .

ఈ దంపతులు ఈ పత్రికను అక్షర రూపంతో పాటు తెలుగు మాట్లాడుతూ చదవడం రాని వారికి రచయితే స్వయంగా వీడియో లో తన మనోభావాలు స్పష్టంగా తెలియజేసే విధంగా కూడా 'పత్రిక' " అందించి పత్రికా రంగంలో ఒక నూతన ఒరవడి సృష్టించి ప్రపంచంలో "ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ అవార్డ్ " ను సాధించి అందరి మన్ననలను పొందిన

( 48 వ పేజీ చూడండి )

# దశ వసంతాల శుభాభినందనలు



2011వ సంవత్సరంలో మావారు సౌత్ ఆఫ్రికాలో ఓ ప్రాజెక్టులో పనిచేయడానికి వెళ్లిన సమయంలో నా సమయాన్ని సంగీత, సాహిత్యాల వైపుకు మళ్లించుకుని నా రచనా వ్యాసంగాన్ని మళ్ళీ మొదలుపెడదాం అనుకుంటూ ఉండగా శ్రీమతి శాంతిగారితో పరిచయం అయ్యింది. ఇదంతా భగవత్ అనుగ్రహంగా భావిస్తున్నాను. ఈ పదేళ్లలో మా అనుబంధం చాలా పటిష్ఠంగా కూడా అయ్యింది. నేను నా కాలక్షేపంగా రాసుకున్న కథలు కవితలు శీర్షికలు అన్నింటినీ చక్కని మార్పులు చెబుతూ చైతన్యం పత్రికలో ప్రచురించేవారు. ప్రచురిస్తూ మాకు చాలా ఆనందాన్ని తృప్తిని కలిగిస్తున్నారు. అనేకమంది పెద్దలు వైజ్ఞానిక విజ్ఞాన, విద్యావేత్తలు చక్కని వ్యాసాలను అనేకానేక విషయాలను మాకు అందిస్తున్నారు. వారి మధ్యలో నాపేరు కూడా ఈ పత్రికలో ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ఈ చైతన్యంలో ఆధ్యాత్మిక విజ్ఞాన చారిత్రాత్మిక, క్రాస్ వర్డ్ పజిల్స్ అనేక అంశాల సమాహారంలా ప్రచురణలు ఉంటాయి. నేను వంటా వార్పులు, నా ఆఫ్రికా ట్రిప్ విశేషాలు సామెతలు సౌందర్య చిట్కాలు, విభిన్న అంశాలను ఆ నెల విశేషాన్ని బట్టి అందించేదాన్ని. మా నాన్నగారు ఆయుర్వేద వైద్యులు డా. పీసపాటి రుక్మిణీనాథ శాస్త్రిగారు అనేక ఆహారాల గురించీ, ఆరోగ్య సమాజాన్ని సృష్టించాలన్న ఆయన తపన 80 ఏళ్ల వయసులో ఆయన కృషిని ఉత్సాహాన్ని గుర్తించి 'ఇంటింటి వైద్యం వంటింటి వైద్యం' శీర్షికను పూర్తిగా ఏడాదిన్నర పత్రికలో ప్రచురించారు.

రిటైర్ అయ్యి విశ్రాంతిగా ఉండాలి అనుకునేవారు కొందరైతే ఖాళీగా ఉండడం ఎందుకని ఏదో పని చేసేవారు ఇంకొందరు. ఓ పత్రికను నేటి సమాజానికి అందించాలని చక్కని విలువలను పత్రిక ద్వారా సమాజానికి అందించాలని ఈ పోటీ ప్రపంచంలో తమదైన శైలిలో ఇందరు పెద్దలను ఈ చైతన్యం ద్వారా ఓ కుటీంభంగా మలిచి ఇంత కృషి చేస్తున్న తీగవరపు ప్రసాద్ గారు. శాంతిగారు చాలా చాలా అభినందనీయులు. వారి కృషికి నా అభినందనలు.

2021 లో మొదటి మహిళా ఎడిటర్ పబ్లిషర్, స్థాపకురాలిగా శ్రీమతి శాంతిగారు చైతన్యం పత్రిక ద్వారా చాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఏషియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను గెలుచుకోవడం మా అందరికి చాలా గర్వంగా ఆనందంగా అనిపించింది. వారి కృషికి తగిన ప్రతిఫలం లభించిందనిపించింది.

ఇంకా ఈ పత్రికలో అనేక అంశాలను జోడించే ప్రయత్నం చేస్తాను. ఈ పది సంవత్సరాల అనుభూతులతో మరొక నూతన ఉత్సాహాన్ని నింపుకుని ఈ చైతన్యం పత్రికకు నూతన సొబగులు దిద్దే ప్రయత్నం తప్పకుండా చేస్తాను. ఈ అవకాశాన్ని నాకు ఇచ్చిన శాంతిగారు ప్రసాద్ గార్ల దంపతులకు వారి కుటుంబానికి నా ధన్యవాదాలు. రచయితలందరికీ నా శుభాకాంక్షలు, వందనములు.

నమస్తే

మీ భారతీ శర్మ

---

# శుభాకాంక్షలు

( 46 వ పేజీ తరువాయి )

ఏకైక పత్రిక .

ఈ పత్రికలో అన్నీ రకాల భావాలు గల వ్యక్తులను ఆకర్షించే విధంగా శీర్షికలు ఎంపిక చేయటం జరుగుతోంది. ముఖ్యంగా దేశ చరిత్రకు సంబంధించిన విషయాలు, సాంప్రదాయ విషయాలు, దేశ స్వాతంత్ర్య సమరంలో త్యాగ ధనుల చరిత్రలు, పురాణగాథలు, పుణ్యక్షేత్రాలు వంటి ఆధ్యాత్మిక విషయాలు మానవులకు హితాన్ని (మంచిని) ఆరోగాన్ని కలిగించే విషయాలు. పిల్లలు పెద్దలు అందరిలో జ్ఞానాన్ని, జ్ఞాన శక్తిని పెంచే పజిల్స్, స్త్రీలకు సంబందించిన ప్రత్యేక శీర్షికలు వంటలు పిండివంటలు వంటి అందరినీ ఆకర్షించే అనేక శీర్షికలతో నేను ప్రపంచంలో నున్న తెలుగు వారిని మరియు తెలుగు చూసి చదవ లేక పోయినా వీడియో లో చూసి, విని అవగాహన చేసుకునే అభిమానులకు అందించే ఏకైక పత్రికగా ప్రజల మన్నలను పొందుతోంది. ఈ పత్రిక ఈ స్థాయికి ఎదగడానికి కారణం శ్రీమతి & శ్రీ ప్రసాద్ శాంతి దంపతుల విశేష కృషి అనే చెప్పాలి. సాధారణంగా కొన్ని పత్రికలో మానవుని బల బలహీనతలను రెచ్చగొట్టే శీర్షికలు ప్రచురించి వ్యాపార దృష్టిలో పత్రికా విలువలు పెంచుకుని ఆదాయం పెంచుకునే విధంగా నడుచుకుంటూ ఉంటాయి.

“చైతన్యం సంకల్పం బలం “ పత్రికా సంపాదకులు ఆ పత్రిక ద్వారా మానవులలో మానవీయ విలువలు పెంచాలన్న లక్ష్యం తో నిస్వార్ధంగా ముందడుగు వేస్తున్నారు. వీరి సంకల్ప బలం నెరవేరే విధంగా ఈ దంపతులకు భగవంతుడు ఆయుః ఆరోగ్య ఐశ్వర్యములు అందించాలని ఆ భగవంతుని వేడుకుంటూ ఈ పత్రిక దశవనంతాలు వంటి అనేక వేడుకలు సదా జరుపుకుంటూ అభివృద్ధి పథంలో కొనసాగాలని కోరుకుంటూ

- ముడుంబై వేంకటాచర్యులు

# మా మాస్టారు - చాగంటి శరత్ బాబు

జీవితకాలంలో ఒక వ్యక్తి చెప్పిన మాటలకన్నా చేసిన పనులు, నిర్వహించిన కర్తవ్యాలు, బ్రతికిన విధానం అందరికీ స్ఫూర్తి దాయకం. అదే సరైన జీవనానికి ఆదర్శనీయం. అందులోను ఒక గురుస్థానంలో ఉన్న వ్యక్తి నడవడిక సమాజానికి, ముందు రానున్న తరాలకు ఉదాహరణగా నిలిచేది.

**చాగంటి శరత్ బాబు** మాష్టారు అని శిష్య బృందం, శరత్ అని స్నేహితులు, ఇలా ఎంతోమంది ప్రేమగా పిలుచుకునే మాష్టారు చిరస్మరణీయులు. మాష్టారు ఒక Transcendental Meditator గా ఎంతోమందికి మెడిటేషన్ అనే ఒక మార్గం చూపిస్తే, ఫిజిక్స్ లెక్చరర్ గా ఐన్ స్టీన్ ఆరాధ్యుడిగా ఆయన దగ్గర సబ్జెక్టు చదుకున్నవారికి ఆయన వల్ల ఫిజిక్స్ మీద శ్రద్ధ పెరిగే విధంగా వారి టీచింగ్ ఉండేదని. ఎవరికీ ఎలా చెప్తే కరక్ట్ గా చేరుతుందో అలాగే చెప్పే ఆయన సొంతదైన పంథాలో చెప్పటం ఇవన్నీ ఒక నిజమైన గురువుకి ఉండేటటువంటి గుణాలు. Try not to become a man of success but rather try to become a man of values అన్న Albert Einstein వాక్యాలని నమ్మి, ఆచరించి మనకు చూపించిన మహా మనీషి మన శరత్ బాబు మాస్టారు.

నమ్మిన సిద్ధాంతాల్ని ఆచరించే ధైర్యం, సందర్భం అందరి జీవితాలలో రాకపోవచ్చు. కానీ మాస్టారికి అది సాధ్యం అవటం మాలాంటి ఎంతో మందికి ధైర్యాన్ని నింపేది. పుస్తకాలకు మాత్రమే పరిమితమైన అనేక విషయాలను, జీవితపు అనుభవంలోకి సాహసంతో తెచ్చిన ఘనత మాష్టారిది. నొప్పించక, తానొవ్వక అన్నట్లు ప్రతీవారితోనూ ఉండేవారు ఆయన. సాహిత్యపరంగా ఎంతో లోతైన అవగాహన ఉంది కూడా చెప్పవలసిన విషయాన్ని తేలికైన మాటలతో చక్కగా ఎదుటివారి హృదయానికి తగిలేలా చెప్పటం ఆయనకే చెల్లింది. అలాగని వ్యతిరేకించాల్సి వచ్చినా అది కూడా ముక్కుకి సూటిగా, నిక్కచ్చిగా చెప్పేవారు. సాధారణంగా గురువు దగ్గర ఎవరైనా ఏమి నేర్చుకున్నావు అని అడిగితే వారు నేర్చుకున్న విషయాలు ఒకటో, రెండో చెప్తారు. అవి సహజంగా అందరికీ ఎదురయ్యే సందర్భం. కానీ నాకు మాత్రం చాలా విషయాలు అని చెప్పాలి... జీవిత పాఠాలు, మెడిటేషన్... ఇలా కొన్ని చెప్పినా, ఆయన ప్రభావం వ్యక్తిగతంగా నామీద చాలా ఉంది. ఆయనతో ఉన్న ఈ జన్మ బంధం నా అదృష్టం. నాన్న తర్వాత నాన్న, గురువు, ఒక వ్యక్తి లోనే దొరకటం నేను చేసుకున్న పుణ్యం.

నాకు తెలిసి గురుతత్వం అనేది గురువు అవసరం లేని స్థితికి తీసుకువెళ్లడం,. మాష్టారు భౌతికంగా అవసరం లేకుండా చేసి ఆధ్యాత్మికంగా, పారమార్థికంగా మనందరికీ ఎప్పటికీ ఉండే స్థితికి చేరుకున్నారు,. వారు, ఇదివరలో ఎంతోమంది పండితుల్లా, వాగ్గేయకారుల్లా, మహానుభావుల్లా తానూ నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరించి మనకు ఎలాగైతే స్ఫూర్తిదాయకులయ్యారో నిరాడంబరంగా... అలాగే మనం కూడా బ్రతికి చూపించగలిగితే అదే మాష్టారికి నిజమైన నివాళి.

శ్రీ గురుభ్యో నమః

- విద్యాభారతి

# కీర్తినే మనకు మిగిల్చిన కీర్తి శేషులు శ్రీ చాగంటి శరత్ బాబుగారితో చైతన్యం అనుబంధం



సున్నితమైన విషయాలను తీసుకుని ఎంతో అద్భుతమైన కథలుగా, తీర్చిదిద్దడమే కాక, శరత్ బాబుగారు వ్రాసిన కథను ఎలా మలిచేవారంటే, చదివే ప్రతీ పాఠకుడిని అనుక్షణం ఆలోచింప చేసేదిగా ఉంటుంది. అది జీవిత నడవడికను తీర్చిదిద్దేదిగా ఉండేది. అంతటి అద్భుతమైన కథలను 2016, 2017 సంవత్సరాలలో మన పత్రికకు మహాభారతం --మన జీవితం అంటూ ఎంతో అద్భుతమైన రచనలు అందిచ్చారు. అలాగే మేము వీడియో మ్యాగజైన్ స్టార్ట్ చేశాక 2021 మే, జూన్ నెలలకు దృష్టి, మతి అనే కథలు శరత్ బాబు గారు అందిచ్చారు .

చాలా అద్భుతంగా వారు అందిస్తున్న తరుణంలో వారి కథ కోసం వారికి ఫోన్ చేయగా, వారి అమ్మాయి ఆయనకి బాగోలేదు అని చెప్పడం, తరువాత నాకు రెండు మూడు సార్లు అదే జవాబు వచ్చేది. చివరకు వారు శివైక్యం పొందడానికి 4 రోజులు ముందు మరల చేసాను . ఆయనే ఎత్తి, భరించలేకపోతున్నాను, బాగోలేదు అని కంటిన్యూ వస్ గా చెబుతుంటే, నేను విన లేక చాల బాధగా అనిపించి కట్ చేసాను. చాలా బాధ కలిగి వారి కథను చదివిన విద్యా భారతిని అడుగగా ఆయనకీ అసలు బాగోలేదు అని చెప్పడం, సెప్టెంబర్ 26న శివసాన్నిద్యానికి చేరారని మెసేజ్ రావడంతో చాలా బాధ కలిగింది. ఆయనకు చేసిన బైపాస్ సర్జరీ మనందరి నుండి బైపాస్ చేస్తుందని అనుకోలేదు.

నాతో శరత్ బాబుగారు ఫోన్ లో మాట్లాడుతున్నట్లే అనిపిస్తోంది. అప్పుడే నా చేత్తో కీ .శే . అని వ్రాయాలంటే చాలా కష్టంగా ఉంది. ప్రజలందరి మనస్సులలో చిరస్థాయిగా నిలిచిన ఆయన ఆత్మకు శాంతి కలిగి, స్వర్గలోక ప్రాప్తి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్ధిస్తూ .... చైతన్యం సంకల్పబలం.

చైతన్యం

సంకల్ప బలం

**CHAITANYAM SANKALPABALAM**

Hyderabad, Telangana, India

*Promoting Asian Talent Globally!*

FIRST EVER VIDEO MAGAZINE

**Super Achiever-2021**

# ASIAN WORLD RECORDS

www.asiantalentpromotionforum.com



**TEEGAVARAPU SHANTI**

Hyderabad, Telangana, India

*Promoting Asian Talent Globally!*

First Woman Owner, Publisher & Editor of a Magazine

**Super Achiever-2021**

# ASIAN WORLD RECORDS

www.asiantalentpromotionforum.com

RNI No. TELTEL/2011/39497 OCTOBER 2021 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication: 1st November Date of Posting: 8th October

HA/CHAMPIONS-India/04/21-01

# CHAMPIONS Book of WORLD RECORDS

## Certificate

This Certificate is proudly awarded to

**TEEGAVARAPU SHANTI, HYDERABAD**

For outstanding participation in

**First ever Video Edition of the Full Magazine**

The Magazine was Edited and Published by Mrs.Teegavarapu Shanti
Owner, Publisher & Editor of Chaitanyam Sankalpabalam, Hydeabad, India as
confirmed on 12th April, 2021.

Dr.Pattabhi Ram. Turlapati
Founder & Chairperson

Dr.Santhi Devi
Founder

APPROVED

Champions Book Of World Records
Champions Book Of World Records, Congress Office Road, Governor Pet, Vijayawada, Andhra Pradesh, India
www.championsbookofworldrecords.com, email: championsbookofworldrecords@gmail.com Mobile: 7702802426

HA/ASIA-India/04/21-1

# ASIAN World Records

## Certificate

*This is to Certify that*

Mr/Miss **TEEGAVARAPU SHANTI, (Hyderabad)**

participated in FIRST EVER VIDEO EDITION OF THE FULL MAGAZINE.
The event was organized by Mrs.Teegavarapu Shanti, Owner, Editor & Publisher of
Chaitanyam Sankalpabalam, Hyderabad, Telangana, India as confirmed
on 12th April, 2021, **as part of World Record Attempt.**

Dr.Pattabhi Ram. Turlapati
Founder & Chairperson

Dr.Santhi Devi
Founder

APPROVED

**Asian World Records**
Asian World Records, Congress Office Road, Governor Pet, Vijayawada, Andhra Pradesh, India
www.asiantalentpromotionforum.com email: asianworldrecords@gmail.com Mobile: 7702802426

Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.